AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY




epaper.aakshitha.com
akshithanews akshithatelugudaily
శనివారం 12, ఏప్రిల్ 2025 | సంపుటి : 15 | సంచిక : 170 | పేజీలు : 8 , + ట్యాబ్ 8 వెల : రూ.5.00 | Nalgonda, Ranga Reddy, Hyderabad, Khammam, Warangal, Mahabub Nagar, Karim Nagar, Amaravathi, Uttarandhra | చీఫ్ ఎడిటర్ : యం.దాస్



## ఐమాక్స్ సమీపంలో

# పూలే విగ్రహ ఏర్పాటు

### స్థలాన్ని పరిశీలించిన సిఎం తదితరులు

అతిపెద్ద అంబేడ్కర్ విగ్రహం ఉన్న సచివాయ సమీపంలో పూలే విగ్రహం ఏర్పాటుపై ప్రభుత్వం ఆలోచిస్తోంది. ఈ మేరకు నెక్లెస్ రోడ్ ఐమాక్స్ సమీపంలో మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహ ఏర్పాటుకు స్థలాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిశీలించారు.

వార్త 2లో

# పూలేకు నివాళులు

### అంబర్‌పేట విగ్రహం వద్ద సిఎం తదితరుల పుష్పాంజలి





హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

:మహాత్మా జ్యోతిబా పూలే జయంతిని పురస్కరించుకుని ఆయనకు ఘనంగా నివాళి అర్పించారు. సిఎం రేవంత్ సహా మంత్రులు తదితరులు నివాళి అర్పించారు. ఈ సందర్భంగా అంబర్ పేటలో ఆ మహనీయుడి విగ్రహానికి పూలమాల వేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాళులు అర్పించారు. పూలే విగ్రహానికి నివాళులు అర్పించిన వారిలో పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, మాజీ ఎంపీలు వీహెచ్, అంజన్ కుమార్ యాదవ్, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జీహెచ్ఎంసీ మేయర్ విజయలక్ష్మి, నియోజకవర్గ ఇంచార్జ్ రోహిన్ రెడ్డి, ఉన్నారు.



# కాంగ్రెస్ ప్రభుత్వంలో భారీ కుంభకోణాలు

- ఆర్థిక నేరానికి తెరలేపిన రేవంత్ ప్రభుత్వం
- 400 ఎకరాలు పక్కాగా అటవీ భూములే
- దానిపై రుణాలు ఎలా తెచ్చారో చెప్పాలి
- దీనిపై సిబిఐ విచారణ జరగాల్సిందే
- బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్

వివరాలు 2లో

## మాతృభాషకు విద్యార్థులను దూరం చేయొద్దు

### ఎక్స్‌లో పోస్ట్ చేసిన వెంకయ్యనాయుడు

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

తెలంగాణలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ద్వితీయ భాషగా సంస్కృతం అమలు చేయాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు వచ్చిన వార్తలు విని విచారించానని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు అన్నారు. మార్కుల దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకుంటే మాత్రం పునరాలోచన చేయాలని కోరారు. ఈ మేరకు 'ఎక్స్'లో ఆయన పోస్ట్ చేశారు. విద్యార్థులను మన మాతృభాషకు దూరం చేయడం మంచిది కాదు. సంస్కృతాన్ని బోధించడంలో తప్పు లేదు.. అదే సమయంలో మనదైన సంస్కృతిని అందిపుచ్చుకునే దిశగా అమ్మ భాష ఆలంబనగా నిలుస్తుంది.



## అభివృద్ధి..వారసత్వం

# లక్ష్యంగా పయనం



- 2036 ఒలంపిక్స్ కోసం భారత్ ఆతిథ్యం
- విపక్షాలది కుటుంబ రాజకీయం
- వారికి అభివృద్ధి కన్నా స్వప్రయోజనాలే ముఖ్యం
- వారణాసిలో పలు అభివృద్ధి పనులకు మోడీ శ్రీకారం
- ఇటీవలి అత్యాచార ఘటనపై అధికారులతో ఆరా

వివరాలు 2లో



## పదేళ్లలో తెలంగాణను లూటీ చేసిన కేసీఆర్ కుటుంబం

వివరాలు 2లో

## ట్రిపుల్ఆర్ పనులు

# వేగవంతం చేయండి

### అధికారులకు సిఎం రేవంత్ ఆదేశం



పేజీ 3లో



## అసెంబ్లీలో పూలే విగ్రహం ఏర్పాటు

### సిపిఎం మద్దతు కోరిన ఎమ్మెల్సీ కవిత



పేజీ 2లో

## ఫ్యూచర్ సిటీ వరకు మెట్రో విస్తరణ

- ఇందుకు అనుగుణంగా డిపిఆర్ సిద్ధం చేయాలి
- అధికారులతో సమీక్షలో సిఎం రేవంత్ ఆదేశం

పేజీ 3లో



# అసెంబ్లీలో ఫూలే విగ్రహం ఏర్పాటు

## సిపిఎం మద్దతు కోరిన ఎమ్మెల్సీ కవిత

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

బహుజనుల సాధికారతకు ప్రతీకగా ఫూలే విగ్రహాన్ని అసెంబ్లీ ఆవరణలో ప్రతిష్టించాలని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ, జాగృతి అధ్యక్షురాలు కవిత డిమాండ్ చేశారు. అసెంబ్లీలో ఫూలే విగ్రహ ఏర్పాటు సాధనకై అనేక కార్యక్రమాలు చేపట్టి ప్రజల మద్దతు కూడగట్టామన్నారు. రిజర్వేషన్లకు 50 శాతం పరిమితి అడ్డంకి తొలగిపోయిందని చెప్పారు. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ అమలుతో తొమ్మిది రాష్ట్రాల్లో 50 శాతానికి పైగా రిజర్వేషన్లు అమలవుతున్నాయని, అందువల్ల బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లును కేంద్రం ఆమోదించాలన్నారు. దీనికోసం రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంపై ఒత్తిడి చేయాలన్నారు. మహాత్మ జ్యోతిరావు ఫూలే జయంతి సందర్భంగా హైదరాబాద్ మింట్ కాంపౌండ్ వద్ద ఆయన విగ్రహానికి పూలమాల వేసి అంజలి ఘటించారు. అనంతరం అసెంబ్లీ ఆవరణలో ఫూలే విగ్రహ ఏర్పాటు-కు సీపీఎం కార్యదర్శి జాన్ వెస్లీ మద్దతు కోరారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ.. తక్షణమే ప్రధానమంత్రి అపాయింట్‌మెంట్ తీసుకొని రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్షాన్ని ఢిల్లీ తీసుకెళ్లాలన్నారు. కుల గణన వివరాలను గ్రామ పంచాయతీల వారీగా బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. ఫూలే విగ్రహాన్ని అసెంబ్లీ ఆవరణలో ఏర్పాటు- చేయాలన్న ఎమ్మెల్సీ కవిత ప్రతిపాదన అభినందనీయమని సీపీఎం కార్యదర్శి జాన్ వెస్లీ అన్నారు. కవిత పోరాటానికి పూర్తి మద్దతు ప్రకటిస్తున్నామని చెప్పారు. కుల అసమానతలను నిర్మూలించకుండా దేశం అభివృద్ధిలో ముందుకు వెళ్లదని తమ నమ్మకమని తెలిపారు. కుల అసమానతలకు వ్యతిరేకంగా పోరాటం చేసిన ఫూలే విగ్రహం అసెంబ్లీలో ఏర్పాటు- చేయాల్సిందేనని అన్నారు. ఎమ్మెల్సీ కవిత డిమాండ్ మేరకు రాష్ట్ర ప్రభుత్వం కులగణన వివరాలను బహిర్గతం చేయాలన్నారు. దేశవ్యాప్తంగా కులగణన చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# ఐమాక్స్ సమీపంలో ఫూలే విగ్రహ ఏర్పాటు

## స్థలాన్ని పరిశీలించిన సిఎం తదితరులు





**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

అతిపెద్ద అంబేద్కర్ విగ్రహం ఉన్న సచివాయ సమీపంలో ఫూలే విగ్రహం ఏర్పాటుపై ప్రభుత్వం ఆలోచిస్తోంది. ఈ మేరకు నెక్లెస్ రోడ్ ఐమాక్స్ సమీపంలో మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహ ఏర్పాటుకు స్థలాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిశీలించారు. సీఎంతో పాటు- స్థల పరిశీలనలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్యేలు, జీహెచ్ఎంసీ మేయర్ విజయలక్ష్మి, మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్, బీసీ సంఘాల నేతలు జాజుల శ్రీనివాస్ గౌడ్, తదితరులు ఉన్నారు. ఇక్కడ ఉన్న స్థలంలో విగ్రహ ఏర్పాటుకు సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని అధికారులకు సిఎం సూచించారు. స్థలం సర్వే చేసి పూర్తి స్థాయి ప్రణాళికలతో నివేదికను అందించాలని అధికారులను సిఎం ఆదేశించారు. అలాగే భవిష్యత్ లో ట్రాఫిక్ తదితర సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకుని డిజైనింగ్ చేయాలని అధికారులకు సూచించారు.

# పదేళ్లలో తెలంగాణను లూటీ చేసిన కేసీఆర్ కుటుంబం

**ఫార్ములా రేస్ కేసులో కేటీఆర్ అరెస్ట్ కాక తప్పదు**

**కేసీఆర్ కుటుంబ దోపిడీపై సిబిఐ విచారణ జరపాలి**

**పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ డిమాండ్**

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

ఫార్ములా ఈ రేసు కేసులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఏదో ఒక రోజు అరెస్ట్ కాక తప్పదని పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. శుక్రవారం హైదరాబాద్ గాంధీ భవన్‌లో పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ విలేకర్లతో మాట్లాడుతూ.. బీఆర్ఎస్ దోపిడీని భరించ లేకనే కాంగ్రెస్ పార్టీని తెలంగాణ ప్రజలు గెలిపించారన్నారు. గత పదేండ్లలో జరిగిన భూ దోపిడీపై విచారణ జరపాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తానని ఈ సందర్భంగా పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. కేసీఆర్ కుటుంబంపై సీబీఐతో విచారణ జరపాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. హెచ్‌సీయూ అంశానికి కేటీఆర్ అరెస్ట్‌కు లింక్ పెట్టడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. కేటీఆర్ మాట్లాడే మాటలకు చిన్న పిల్లలు సైతం నవ్వుకుంటున్నారన్నారు. పదేండ్లలో భూ దోపిడి చర్చకు సిద్ధమా?.. దమ్ము ధైర్యముంటే చర్చకు రండంటూ కేటీఆర్‌కు పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఈ సందర్భంగా సవాల్ విసిరారు. కరప్షన్‌కి కేరాఫ్ అడ్రస్ కేసీఆర్ కుటుంబమని ఆయన అభివర్ణించారు. లిక్కర్ స్కాం చేసింది కూడా కేసీఆర్ కుటుంబమేనని ఆయన గుర్తు చేశారు. అడ్డమైన వాళ్లు వచ్చి మాట్లాడుతున్నారని.. ఈ మాటలను నమ్మకండంటూ తెలంగాణ ప్రజలకు పీసీసీ చీఫ్ సూచించారు. కేటీఆర్ ఇంతగా దిగజారుతాడా? అంటూ సందేహం వ్యక్తం చేశారు. చాలా తక్కువ సమయంలో అత్యంత ఎక్కువ ధనం దోపిడి చేసింది కేసీఆర్ కుటుంబమేనని ఈ సందర్భంగా పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ గుర్తు చేశారు. బిల్లీ రావుతో కేటీఆర్ ఒప్పందం చేసుకున్నాడని పేర్కొన్నారు. కేటీఆర్ గుంటూరులో ఏం చదువు నేర్చుకున్నాడో అర్థం కావడం లేదన్నారు. సగం సగం తెలుసుకొని రాజకీయ లబ్ది కోసం కేటీఆర్ మాట్లాడుతారంటూ ఎద్దేవా చేశారు. బీసీ కుల గణన వల్ల బీఆర్ఎస్ పార్టీలో వణుకు పుట్టిందన్నారు. బీఆర్ఎస్ పదేండ్లలో ఎన్నివేల ఎకరాలను కొల్లగొట్టారో తెలియదా? అంటూ ఆ పార్టీ నేతలను ఆయన సూటిగా ప్రశ్నించారు.రైతులు బాగు పడుతుంటే కేటీఆర్‌కి కడుపు నొప్పి వస్తోందని ఎద్దేవా చేశారు. ఏఐ టెక్నాలజీతో వీడియోలు చేయించి తప్పుడు సంకేతాలు ప్రజల్లోకి పంపారంటూ బీఆర్ఎస్ నేతలపై నిప్పులు చెరిగారు. తెలంగాణకి ఉద్యోగాలు రాకూడదా? అంటూ బీఆర్ఎస్ నేతలు సూటిగా ప్రశ్నించారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలో భారీ కుంభకోణాలు



**ఆర్థిక నేరానికి**

**తెరలేపిన రేవంత్ ప్రభుత్వం**

**400 ఎకరాలు పక్కాగా**

**అటవీ భూములే**

**దానిపై రుణాలు ఎలా**

**తెచ్చరో చెప్పాలి**

**దీనిపై సిబిఐ విచారణ**

**జరగాల్సిందే**

**బిఆర్ఎస్ వర్కింగ్**

**ప్రసిడెంట్ కేటీఆర్ డిమాండ్**

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మోసం, విధ్వంసం, దృష్టి మళ్లించడం అనే 3డీ మంత్రంతో పాలన చేస్తున్నదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. రేవంత్ ప్రభుత్వం ఆర్థిక నేరానికి తెరలేపిందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో భారీ కుంభకోణాలు జరుగుతున్నాయని చెప్పారు. కంచ గచ్చిబౌలిలో జరిగిన పర్యావరణ విధ్వంసాన్ని చూసి దేశం మొత్తం విస్తుపోయిందన్నారు. ఆ 400 ఎకరాలు అటవీ భూమేనని, సుప్రీంకోర్టు తీర్పుల ఆధారంగా ఆ విషయాన్ని చెబుతున్నానని స్పష్టం చేశారు. హెచ్‌సీయూ భూముల వెనుక 10 వేల కోట్ల ఆర్థిక కుంభకోణం ఉందన్నారు. కుంభకోణానికి కర్త, కర్మ, క్రియ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అంటూ ఆరోపించారు. మహాత్మా జ్యోతిబా పూలే జయంతి సందర్భంగా తెలంగాణ భవన్‌లో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డికి అన్నీ తెలిసే భారీ ఆర్థిక నేరానికి పాల్పడ్డారని మండిపడ్డారు. కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంతో దేశం మొత్తం తెలంగాణ వైపు చూస్తోందన్నారు. ఒక బీజేపీ ఎంపీ సహకారంతో ఈ స్కామ్ చేస్తున్నారని ఆరోపించారు. ఈ వ్యవహారంలో ట్రస్ట్ ఎడ్వైజర్స్ ఇన్వెస్ట్మెంట్ అనే కంపెనీ రేవంత్ రెడ్డికి బ్రోకరిజం చేసిందన్నారు. అందుకు గాను .. సదరు కంపెనీకి రూ.170 కోట్లు లంచం ఇచ్చారన్నారు. సుప్రీంకోర్టు తీర్పులు, ఆర్బీఐ గైడ్‌లైన్సులను తుంగలో తొక్కారని చెప్పారు. అటవీ భూమిని రేవంత్ రెడ్డి ప్రభుత్వం తాకట్టు పెట్టిందన్నారు. అటవీ భూమిని తాకట్టు పెట్టడం, అమ్మే అధికారం ప్రభుత్వానికి కూడా లేదన్నారు. వాల్టా, ఫారెస్టు చట్టాలను కాంగ్రెస్ ప్రభుత్వం ఉల్లంఘించింది. బీజేపీ ఎంపీ సారధ్యంలోనే బ్రోకరేట్ కంపెనీ తీసుకొచ్చారు. ఆ ఎంపీకి రేవంత్ అనుచితి లబ్ది చేకూరుస్తున్నారు. త్వరలోనే ఆ బీజేపీ ఎంపీ ఎవరో చెబుతానన్నారు. ఈ వ్యవహారంపై కేంద్ర దర్యాప్తు సంస్థలకు లేఖ రాస్తున్నట్లు వెల్లడించారు. కేంద్రం, ఆర్బీఐ, సీబీఐ, సెబీ, ఎస్ఎఫ్ఐవో దర్యాప్తు చేయాలని కోరుతున్నాం. 400 ఎకరాలకు టీ-జీఐఐసీకి యజమాని కాదు. తమది కాని భూమిని టీ-జీఐఐసీ తాకట్టు- పెట్టింది. మోసపూరిత భూమిని తాకట్టు పెట్టుకుని బ్యాంకు రుణం ఇచ్చింది. 400 ఎకరాల భూమి విలువ రూ.5,239 కోట్లు- అని స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్ శాఖ చెబుతున్నది. అదే భూమి విలువ రూ.30 వేల కోట్లు- అని రెవెన్యూ శాఖ చెప్పింది. లేని భూమి ఉన్నట్లు చూపి లోన్ తీసుకోవాలని చూశారు. భయంకరమైన ఆర్థిక దోపిడీకి రేవంత్ రెడ్డి పాల్పడుతున్నారు. తమది కాని భూమిని టీ-జీఐఐసీ ఎలా తాకట్టు పెడ్తుందని కెటిఆర్ ప్రశ్నించారు. ప్రధానమంత్రి, కేంద్ర ఆర్థికమంత్రికి తెలియకుండా ఈ వ్యవహారం జరిగిందన్నారు. కేంద్రానికి చిత్తశుద్ధి ఉంటే వెంటేనే సీవీసీ, సీబీఐ విచారణ జరపాలని డిమాండ్ చేశారు. కేంద్రం స్పందించకుంటే కాంగ్రెస్, బీజేపీ మధ్య ఒప్పందం ఉన్నట్లే అంటూ వ్యాఖ్యలు చేశారు. ఆర్బీఐ నిబంధనలు పాటించకుండా.. 10వేల కోట్లు తెచ్చారన్నారు. లిటిగేషన్ భూమికి ఐసీఐసీఐ బ్యాంకు ఎలా లోన్ ఇచ్చిందని ప్రశ్నించారు. ఫీల్డ్ విజిట్ చేయకుండానే బ్రోకర్ ఆధారంగా బ్యాంక్ ప్రభుత్వానికి రుణం ఇచ్చిందని కేటీఆర్ పేర్కొన్నారు.

# అభివృద్ధి..వారసత్వం లక్ష్యంగా పయనం





**2036 ఒలంపిక్స్ కోసం**

**భారత్ ఆతిథ్యం**

**విపక్షాలది కుటుంబ రాజకీయం**

**వారికి అభివృద్ధి కన్నా**

**స్వప్రయోజనాలే ముఖ్యం**

**వారణాసిలో పలు అభివృద్ధి**

**పనులకు మోడీ శ్రీకారం**

**ఇటీవలి అత్యాచార ఘటనపై**

**అధికారులతో ఆరా**




**వారణాసి, అక్షిత ప్రతినిధి :**

భారత్ అభివృద్ధి, వారసత్వం అనే రెండింటితో ముందుకువెళ్తోందని ప్రధాని మోడీ అన్నారు. 2036లో నిర్వహించనున్న ఒలింపిక్స్‌కు భారత్ ఆతిథ్యం ఇవ్వాలని అనుకుంటుందని.. అందుకు అనుమతి తీసుకోవడానికి అధికారులు ప్రయత్నాలు చేస్తున్నారని తెలిపారు. తన సొంత నియోజకవర్గమైన కాశీ ఎప్పటికీ తనదేనని.. తాను కాశీకి చెందినవాడినని మోదీ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన తన సొంత నియోజకవర్గం వారణాసిలో పర్యటించారు. ఈ సందర్భంగా పలు కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. అలాగే ప్రధాని నరేంద్ర మోదీ మరోమారు ప్రతిపక్షాలపై విరుచుకు పడ్డారు. ప్రతిపక్ష పార్టీలు అధికార కాంక్షతో కుటుంబ ప్రయోజనాలపై మాత్రమే దృష్టి సారిస్తున్నాయని విమర్శించారు. కానీ తమ పార్టీ ఎటువంటి పదవీ కాంక్ష లేకుండా సమ్మిళిత అభివృద్ధి ఇతివృత్తంగా ముందుకుసాగుతోందని అన్నారు. ఎన్డీఏ కూటమి నేతలంతా ప్రతి ఒక్క పౌరుడి అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తున్నారని పేర్కొన్నారు. పులే దంపతులను ఆదర్శంగా తీసుకొని తాము మహిళల విద్య, అభివృద్ధికి కృషి చేస్తున్నామని అన్నారు. వారణాసిలో రూ.3,880 కోట్ల విలువైన 44 ప్రాజెక్టులకు శంకుస్థాపన చేసిన ప్రధాని అక్కడి వారినుద్దేశించి ప్రసంగించారు. ప్రతిపక్షాలు 'పరివార్ కా సాథ్ పరివార్ కా వికాస్' అనే విధానాన్ని అనుసరిస్తాయని ప్రధాని పేర్కొన్నారు. కానీ దానికి విరుద్ధంగా తామెప్పుడూ 'సబ్‌కా సాథ్..సబ్‌కా వికాస్' నినాదంతో ముందుకువెళ్తామన్నారు. ప్రస్తుతం ప్రారంభించిన ప్రాజెక్టుల్లో కూడా గ్రామీణాభివృద్ధికి పెద్దపీట వేశామని అన్నారు. వాటిలో 130 తాగునీటి ప్రాజెక్టులు, నాలుగు గ్రామీణ రోడ్లు, 100 కొత్త అంగన్‌వాడీ కేంద్రాలు, 356 గ్రంథాలయాలు, పాలిటెక్నిక్ కళాశాల, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఉన్నాయని ప్రధాని తెలిపారు. గతంలో పూర్వాంచల్‌లో ఆరోగ్య సౌకర్యాలు తక్కువగా ఉండేవని, కానీ నేడు కాశీ పూర్వాంచల్‌కు ఆరోగ్య రాజధానిగా మారుతోందని ప్రధాని అన్నారు. 70 ఏళ్లు దాటిన ముగ్గురు లబ్ధిదారులకు ఆయుష్మాన్ కార్డులను అందజేశారు. ఇదిలావుంటే వారణాసిలో చోటుచేసుకున్న దారుణ సామూహిక అత్యాచార ఘటన దిగ్భ్రాంతికి గురిచేసింది. 6 రోజుల్లో 23 మంది వ్యక్తులు.. 19 ఏళ్ల యువతిపై అత్యాచారానికి పాల్పడిన అమానవీయ ఘటన ఇటీవల వెలుగుచూసిన సంగతి తెలిసిందే. ఇది ప్రధాని మోదీ దృష్టికి చేరడంతో ఆయన ఆరా తీశారు. శుక్రవారం వారణాసి కలెక్టర్, పోలీసు ఉన్నతాధికారులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. మోదీ వారణాసిలో పర్యటించిన సందర్భంగా ఇటీవల జరిగిన అత్యాచార ఘటన గురించి జిల్లా మేజిస్ట్రేట్, పోలీస్ కమిషనర్, డివిజినల్ కమిషనర్ అడిగి తెలుసుకున్నారు. నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూసుకోవాలని ఆదేశాలు ఇచ్చారు.

# ఫ్యూచర్ సిటీ వరకు మెట్రో విస్తరణ

**ఇందుకు అనుగుణంగా డిపిఆర్ సిద్దం చేయాలి**

**అధికారులతో సమీక్షలో సిఎం రేవంత్ ఆదేశం**

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

ఫ్యూచర్ సిటీ వరకు మెట్రోను విస్తరించాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి నిర్ణయించారు. అందుకు అవసరమైన తుది ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. శుక్రవారం కమాండ్ కంట్రోల్ సెంటర్ లో మెట్రో విస్తరణపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. సీఎంతో పాటు సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, శ్రీనివాసరాజు, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, సీఎం ముఖ్య కార్యదర్శి వి.శేషాద్రి, పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి దాన కిశోర్, హైదరాబాద్ మెట్రో రైల్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మెట్రో రెండో దశ విస్తరణకు సంబంధించిన ప్రతిపాదనల పురోగతిని ముఖ్యమంత్రి ఆరా తీశారు. కేంద్ర ప్రభుత్వం నుంచి అనుమతులు రావాల్సి ఉందని, ఇప్పటికే ఢిల్లీలో అధికారులను కలిసి సంప్రదింపులు జరిపినట్లు- అధికారులు వివరించారు. హైదరాబాద్ మెట్రో రెండో దశ విస్తరణకు సంబంధించి నాగోల్ నుంచి శంషాబాద్ ఎయిర్ పోర్ట్ వరకు (36.8 కి.మీ.),రాయదుర్గం-కోకాపేట నియోపొలిస్ (11.6 కి.మీ.), ఎంజీబీఎస్- చాంద్రాయణ గుట్ట (7.5 కి.మీ.), మియాపూర్-పటాన్‌చెరు (13.4 కి.మీ.), ఎల్బీ నగర్-హయత్ నగర్ (7.1 కి.మీ.) మొత్తం 76.4 కి.మీ.ల విస్తరణకు రూ.24269 కోట్ల అంచనాలతో డీపీఆర్‌ను రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి పంపించింది. కేంద్రంతో పాటు- రాష్ట్ర ప్రభుత్వం చెరిసగం నిధులు భరించేలా జాయింట్ వెంచర్‌గా ఈ ప్రాజెక్టు చేపట్టేలా ప్రతిపాదనలు తయారు చేసింది. కేంద్రం నుంచి అనుమతులు సాధించేందుకు నిరంతరం ప్రయత్నించాలని, అనుమతులు రాగానే పనులు ప్రారంభించేందుకు సన్నద్ధంగా ఉండాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు.

# శ్రీ చైతన్య నల్లగండ్ల విద్యార్థులు 2024 2025 అకాడమిక్ సంవత్సరంలో మరో విజయం

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

శ్రీ చైతన్య నల్లగండ్ల బ్రాంచ్ విద్యార్థులు ఐ ఎన్ టి ఎస్ ఓ పరీక్షల్లో విజేతలుగా నిలిచారు. నల్లగండ్ల బ్రాంచ్లో ఐఎన్టీఎస్ ఓ పరీక్ష విజేతలుగా నిలిచిన వారికి బహుమతులు అందజేశారు..ఈ పరీక్షల్లో విజేతలుగా గ్రాండ్ ప్రైజ్ విజేతగా శ్రియసలోని లాప్టాప్ బహుమతి అందుకోగా, ప్రథమ స్థానంలో శ్రావ్య శివాని ట్యాబ్ ని బహుమతిగా గెలుచుకున్నది. వరుసగా రెండవ స్థానంలో తన్వి, అక్షత్ నాయుడు, మూడవ స్థానంలో అఖిలేష్, వెంకట కార్తికేయ నాలుగవ స్థానంలో మాల శ్రీ సాహు, ఫిరోజా, కుమార్ చైతన్య ఐదవ స్థానంలో చిన్మయి మోడీ బంగారు పథకాలను అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం శివరామకృష్ణ ఆర్ ఐ అనిత మేడం ,జోనల్




కోఆర్డినేటర్ అన్నపూర్ణ, నల్లగండ్ల బ్రాంచ్ ప్రిన్సిపల్ వాణి, ప్రైమరీ ఇన్చార్జ్ అమలా, డీన్ నాగరాజు టెన్త్ ఇంచార్జ్ రంగా అండ్ లక్ష్మీ లు పిల్లలకు బహుమతులు అందజేశారు . మరియు ప్రపంచ వరల్డ్ రికార్డులో విజయం సాధించిన విద్యార్థులకు సర్టిఫికెట్ ప్రదానోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ అనిత మాట్లాడుతూ పిల్లలు ఇలాగే అన్ని రంగాలలో విజయం సాధించాలని కోరుకున్నారు.నల్లగొండ ప్రిన్సిపాల్ వాణి మాట్లాడుతూ అన్ని విధాల సహకరించిన శ్రీ చైతన్య మేనేజ్మెంట్ మరియు విద్యార్థుల తల్లిదండ్రులకు ధన్యవాదాలు తెలుపుతూ ఇలాగే పిల్లలు అన్ని రంగాలలో విజయం సాధించాలని కోరుకున్నారు.

## మహాత్మునికి ఘన నివాళులు అర్పించిన కార్పొరేటర్ కవిత





**వరంగల్, అక్షిత బ్యూరో:**

మహాత్మా జ్యోతిబాపూలే జయంతి సందర్భంగా వరంగల్ తూర్పు నియోజకవర్గం 12వ డివిజన్ దేశాయిపేటలో సామాజికవేత్త డాక్టర్ పాలడుగుల సురేందర్ ఆధ్వర్యంలో పోచమ్మ దేవాలయం వద్ద ఉన్న జ్యోతిబా పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు కార్యక్రమానికి స్థానిక కార్పొరేటర్ కావటి కవిత రాజు యాదవ్ విచ్చేసి మాట్లాడుతూ ఆ రోజుల్లోనే అట్టడుగు పేద దళిత వర్గాల అభ్యున్నతి కోసం మహిళల అక్షరాస్యత కోసం కృషి చేసిన మొట్టమొదటి సంఘ సేవకులు మాత్మ జ్యోతిబాపూలే మాత్మ సావిత్రిబాయి పూలే అని అన్నారు. వారి మార్గం నేటి యువతకు స్ఫూర్తిదాయకం వారి సేవ తత్పరత సమాజ హితం బస్వి తరాలకు ఆచరణీయం అన్నారు ఈ సందర్భంగా వారి జయంతి సందర్భంగా కేక్ కట్ చేసి బాటసారులకు,విద్యార్థులకు పంచారు ఈ కార్యక్రమంలో స్థానికులు నట్టే నారాయణ పొగాకు రామకృష్ణ ఈర్ల రాజేందర్,డా,పరికీ సుధాకర్, గండి ఆనంద్, అయిత ఉశా భాస్కర్, కుమ్మరి పూర్ణ బిక్షపతి శ్యామ్ ప్రవీణ్,వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు




**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

మహాత్మ జ్యోతిరావు పూలే 198 జయంతి పురస్కరించుకొని శనివారం రోజు మియాపూర్ డివిజన్ లో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు గుండె గణేష్ , సురేష్ ముదిరాజ్ ల ఆధ్వర్యం లో అర్ బి అర్ కాంప్లెక్స్ దగ్గర జయంతి కార్యక్రమ%శీ% నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు రాచమల్ల నాగేశ్వర్ గౌడ్, కలివేముల మనోహర్, డివిజన్ అధ్యక్షులు ఆకుల లక్ష్మణ్ ముదిరాజ్, విజేందర్ సింగ్, శివరాజ్, కే ప్రసాద్, మన్యం జాజేరావు రాము, ముఖేష్ రవికాంత్, అప్పారావు చందు నరేష్ హరి తదితరులు పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనం నడిపిన 9 మందికి జైలు శిక్ష



**వరంగల్, అక్షిత బ్యూరో:**

నిన్నటి రోజున కాజీపేట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇన్స్పెక్టర్ నాగబాబు ఆధ్వర్యంలో జరిపిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడిన తొమ్మిది మంది వాహనదారులను శుక్రవారం కోర్టులో హాజరు పరచగా న్యాయమూర్తి వీరికి రెండు రోజుల చొప్పున జైలు శిక్షణను విధిస్తూ తీర్పును వెల్లడించారు. దీనితో శిక్ష పడిన వాహన దారులను పోలీసులు హుజురాబాద్ సబ్ జైలుకు తరలించారు.

## పిడుగు పాటుకు గుర్రై రెండు ఎడ్లు, ఒక్క బర్రె మృతి...

### రైతును పరామర్శించిన ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి....

**జనగామ/ బచ్చన్నపేట, అక్షిత ప్రతినిధి:**

జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని కట్కూరు గ్రామానికి చెందిన మర్రికింది ఎల్లయ్య అనే రైతుకు చెందిన రెండు ఎడ్లు, ఒక్క బర్రె పిడుగుకు గుర్రై మృతి చెందాయి. ఈ అకస్మాత్తుగా జరిగిన ఘటనతో రైతుకు తీవ్ర నష్టం బుధవారం రాత్రి సమయంలో జరిగింది... ఈ విషయాన్ని తెలుసుకున్న జనగాం ఎమ్మెల్యే డా.పల్లా రాజేశ్వర్ రెడ్డి వెంటనే స్పందించి, గురువారం బాధిత రైతు కుటుంబాన్ని పరామర్శించారు. వారి బాధను అడిగి తెలుసుకొని, ధైర్యం చెప్పారు.తర్వాత స్థానిక తహసీల్దార్తో మాట్లాడి, ప్రభుత్వం తరఫున వెంటనే నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎల్లయ్య వంటి సామాన్య రైతులకు ఇలాంటి విపత్తులు జీవనాధారాన్ని కోల్పోయే పరిస్థితులను తెచ్చిపెడుతున్నా యన్నారు... ప్రభుత్వ సహాయం వెంటనే అందే దిశగా తాను కూడా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.రైతులు దేశానికి వెన్నెముకలని, వారి సంక్షేమం కోసం ఎల్లప్పుడూ ప్రభుత్వం అండగా ఉంటుందని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. వీరి వెంట బి. కృష్ణంరాజు, ముసిని రాజు, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.



# మహాత్మా జ్యోతిబా పూలే ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి...!

### ఘనంగా మహాత్మా జ్యోతిబా పూలే 199వ జయంతి వేడుకలు..

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్...!!!

**జనగామ, అక్షిత ప్రతినిధి:**





మహాత్మా జ్యోతిబా పూలే ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు.శుక్రవారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో వెనుకబడిన తరగతుల శాఖ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిబా పూలే 199వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పాల్గొని, జ్యోతి ప్రజ్వలన గావించి, మహాత్మా జ్యోతిబా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... సామాజిక ఉద్యమకారుడిగా, కుల వివక్షతకు వ్యతిరేకంగా అన్ని వర్గాల సమానత్వానికి పాటుపడిన మహాత్మా జ్యోతిబా పూలే సేవలు నేటి సమాజానికి ఆదర్శమని పేర్కొన్నారు. సమానత్వం లేని కాలంలో సత్య శోధక్ సమాజ్ ను ఏర్పాటు చేసి సమానత్వానికి ఎంతగానో కృషి చేశారని తెలిపారు. కుల వివక్షతకు వ్యతిరేకంగా పోరాడటమే కాకుండా, సంఘ సంస్కర్తగా సేవలందించారని, ఆయన చేసిన కృషి ఫలితంగానే సమాజంలో నేడు మార్పులు వచ్చాయని, ఆనాటి పరిస్థితులు, నేటి పరిస్థితులు వేరైనప్పటికీ, మహాత్మా జ్యోతిబా పూలే ఆశయాలను ముందుకు తీసుకు వెళ్లాలన్నారు. మహాత్మా జ్యోతిబా పూలే చదువు ప్రాముఖ్యతను విస్తరింపజేశారని, ప్రత్యేకించి మహిళల విద్యకు కృషి చేశారని, సతీసహగమనం, వర్ణ వ్యవస్థ నిర్మూలనకు తన జీవితాన్ని త్యాగం చేశారని వెల్లడించారు.అలాగే రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకాన్ని నూతనంగా ప్రారంభించిందని, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలకు చెందిన నిరుద్యోగ యువతీ, యువకుల నుంచి దరఖాస్తులను స్వీకరిస్తోందని పేర్కొన్నారు. ఈ నెల 14వ (గడువు తేదీ) వరకు ఆసక్తి గల వారు ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. అదే విధంగా పురపాలక కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన సేవా కేంద్రంలో, అలాగే ఎంపిడిఓ కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన ప్రత్యేక సహాయ కేంద్రంలో దరఖాస్తులకు సంబంధించిన ధ్రువపత్రాలను సమర్పించాలని విజ్ఞప్తి చేశారు.అనంతరం ఎవక్తలు మాట్లాడారు. దేశంలో కుల వ్యవస్థకు వ్యతిరేకంగా, అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహానుభావుడు మహాత్మా జ్యోతిబా పూలే అని కొనియాడారు.అంతకుముందు సమాచార పౌరసంబంధాల శాఖ ఆధ్వర్యంలో... తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారుల బృందాలచే మహాత్మా జ్యోతిబా పూలే గొప్పతనాన్ని తమ పాటల ద్వారా ఆహుతులకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ అధికారి రవీందర్, డీఎస్సీడీఓ విక్రమ్, వివిధ శాఖల జిల్లా అధికారులు, కల్లు గీత కార్మిక సంఘం ఉపాధ్యక్షులు, జిల్లా ప్రధాన కార్యదర్శి బార్నె వెంకట మల్లయ్య, జిల్లా పద్మశాలి సంఘ అధ్యక్షులు వేముల బాలరాజ్, విశ్వ బ్రాహ్మణ సంఘ అధ్యక్షులు నారోజు రామేశ్వర చారి, కురుమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జామ మల్లేష్, కురుమ సంఘ అధ్యక్షులు బాల్దే మల్లేశం, వడ్డెర సంఘ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ శివరాత్రి దుర్గయ్య, వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షులు శివరాత్రి కుమార్, సంచార జాతుల జిల్లా అధ్యక్షులు కడారి రమేష్, కురుమ సంఘ పట్టణ కార్యదర్శి జూకంటి శ్రీశైలం, రజక సంఘ నాయకులు మామిడల రాజు, కురుమ సంఘ నాయకులు మంగ రామకృష్ణ, సీనియర్ పాత్రికేయులు కన్నా పరశురాములు, కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదాల కట్టడికి దీక్ష

### వేములపల్లిలో సర్వీస్ రోడ్డు ఏర్పాటు చేయాలి

### మే 1 నుంచి ఆమరణ నిరాహారదీక్ష

### బిఎస్పీ మిర్యాలగూడ నియోజకవర్గ ఇంచార్జి పుట్టల దినేష్

**అక్షిత న్యూస్, వేములపల్లి:**

వేములపల్లి మండల కేంద్రంలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాల నివారణకు తక్షణమే సర్వీస్ రోడ్డు ఏర్పాటు చేయాలని బహుజన సమాజ్ పార్టీ మిర్యాలగూడ నియోజకవర్గ ఇంచార్జి పుట్టల దినేష్ శుక్ర వారం వేములపల్లి తాహాశీల్దార్ పుష్పలతకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నార్కట్ పల్లి–అద్దంకి రోడ్డు విస్తరణలో హైవే రోడ్డుకు ఇరు వైపులా సర్వీస్ రోడ్డు వేస్తామని చెప్పిన కాంట్రాక్టర్ నేటి వరకు సర్వీస్ రోడ్డు నిర్మించలేదన్నారు. హైవే పై వెళ్తున్న బాటసారులతో పాటు ద్విచక్ర వాహనదారులు నిత్యం రోడ్డు ప్రమాదాలకు గురవుతూ ప్రాణాలు కోల్పోతున్నరన్నారు. హైవే వెంట సర్వీస్ రోడ్డుపై నడక దారి లేక ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని నడుస్తున్నప్పటికీ అవగాహన లేని కొంత మంది డ్రైవర్లు అతివేగంతో అజాగ్రత్తతో వాహనాలను నడుపుకుంటూ రోడ్డుపై వెళ్తున్న కార్ల డ్రైవర్లు ద్విచక్ర వాహనదారులను, బాటసారులను ఢీకొంటూ వెళ్ళిపోతుండ టంతో అనేకమంది ప్రమాదాలకు గుర్రై మృతిచెందడంతో మృతుల కుటుంబసభ్యులు వీధి పాలవుతున్నారన్నారు.ఒక్క నెలలోనే మండల కేంద్రమైన వేములపల్లిలో పదుల సంఖ్యలో రోడ్డు ప్రమాదాలలో ప్రాణాలు కోల్పోయారని, మరి కొంతమంది రోడ్డు ప్రమాదాల బారిన పడకుండా ఉండాలంటే తక్షణమే హైవేకు ఇరువైపులా సర్వీస్ రోడ్డు ఏర్పాటుచేయాలన్నారు. అధికారులు స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడి తక్షణమే చర్యలు తీసుకోని ఈనెల 31 వరకు సర్వీస్ రోడ్డు పనులను చేపట్టాలని లేనట్లయితే బిఎస్పి ఆధ్వర్యంలో స్థానిక తహసిల్దార్ కార్యాల యం ఎదుట ఆమరణ నిరాహారదీక్ష చేపడుతానని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ నియోజకవర్గ అధ్యక్షులు నాలి నాగరాజు ఉన్నారు.




## జాబ్ మేళా ప్రారంభించిన మంత్రులు సురేఖ,సీతక్క



**వరంగల్, అక్షిత బ్యూరో:**

వరంగల్ (తూర్పు) నియోజక వర్గ పరిధి లోని ఏం కే నాయుడు కన్వెన్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన మెగా జాబ్ మేళా ను రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి దనసరి అనసూయ( సీతక్క) తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించిన రాష్ట్ర దేవాదాయ అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొండ సురేఖ. ఈ కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ డా.సత్య శారద, బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే,రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్ అఫ్జల్ బియాబాని ఖుస్రో పాషా, అదనపు కలెక్టర్ సంధ్య రాణి కార్పొరేటర్లు, జిల్లా, జిడబ్ల్యూ ఎంసీ ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ కార్యాలయం లో మహాత్మా జ్యోతి రావు పూలే జయంతి వేడుకలు పాల్గొన్న మాజి స్పీకర్ మధుసూధనాచారి

**వరంగల్, అక్షిత బ్యూరో:**

శుక్రవారం హనుమకొండలోని బి ఆర్ ఎస్ జిల్లా కార్యాలయంలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ స్పీకర్ మధుసూదనచారి పాల్గొన్న వరంగల్ తూర్పు మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అనంతరం ఈ నేల ఏప్రిల్ 27న వరంగల్ లో జరిగే బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ మహాసభ ఏర్పాట్ల గురించి ఏర్పాటు చేసిన పత్రిక సమావేశంలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ లు తక్కలపల్లి రవీందర్ రావు పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి మాజీ జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి స్టేషన్ఘన్పూర్ మాజీ ఎమ్మెల్యే , రాజయ్య హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే సతీష్ రాకేష్ రెడ్డి జిల్లా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జర్నలిస్టు, లాయర్, సబ్ రిజిస్ట్రార్ లను సన్మానించిన బిసి జెఏసి

**మిర్యాలగూడ, ఏప్రిల్ 11 అక్షిత ప్రతినిధి :**





మిర్యాలగూడ పట్టణం మహాత్మ జ్యోతిబాపూలే భవనంలో బీసీ జేఏసీ ఆధ్వర్యంలో మిర్యాలగూడ బీసీ జేఏసీ ఆధ్వర్యంలో మిర్యాలగూడ సబ్ రిజిస్టర్ బలరాంయాదవ్, మిర్యాలగూడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు నేతి సత్యనారాయణ , ఉత్తమ తెలుగు జర్నలిస్టు అవార్డుకు ఎంపికైన గుండెపూరి వెంకటేశ్వర్లును బిసి జేఏసీ ఆధ్వర్యంలో కుల సంఘాలు ఉద్యోగ సంఘాలు సామాజిక సేవకులు బీసీ జేఏసీ కన్వీనర్ మారం శ్రీనివాస్ బీసీ రాష్ట్ర నాయకులు కోల సైదులు బీసీ రాష్ట్ర నాయకులు టి.అర్జున్ బీసీ జేఏసీ కో కన్వీనర్ దాసరాజు జయరాజు యాదవ సంఘం అధ్యక్షులు చేగొండి మురళి యాదవ్, ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కస్తూరి ప్రభాకర్ డాక్టర్ రాజు, తిరుమలగిరి అశోక్, కొండయ్య నాయుడు పి సత్యనారాయణ, కడప వెంకటేశ్వర్లు డాక్టర్ పండిట్ శ్రీనివాస్ కొండారం శ్రీనివాస్ దుగ్గి శ్రీనివాస్ పోగుల సైదులు అంజి బాబు సుదర్శన్ బాల శ్రీనివాస్ నాయుడు శీలం వీరస్వామి ఎర్రయ్య మధుసూదన్ మట్టయ్య భాస్కర్ అడ్వకేట్ నాయిని భాస్కర్ పృథ్వీరాజ్ బత్తుల కృష్ణ ఈశ్వర చారి బ్రహ్మ ముని పి శ్రీనివాస్ నక్క శ్రీనివాస్ పండిట్ శ్రీనివాస్ గంధం సైదులు నారాయణ అప్పారావులు పాల్గొన్నారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

## సంపాదకీయం...

# పన్నులపై ఒకడుగు వెనక్కు తగ్గిన ట్రంప్!

డోనాల్డ్ ట్రంప్‌కు తత్వం తలకెక్కుతోందా! ప్రపంచ దేశాలతో రాజీకి వస్తున్నాడా!! మూడు నెలల పాటు తాను ప్రకటించిన పన్నుల యుద్ధాన్ని వాయిదా వేస్తున్నట్లు చేసిన ప్రకటన దేనికి సూచిక గతంలో మాదిరి ఈసారి కూడా చైనా మీద ఏదో ఒక సాకుతో వాయిదా లేదా సుంకాల తగ్గింపు చర్యలకు పాల్పడే అవకాశాలు లేకపోలేదు. ప్రపంచ మార్కెట్ల మీద చైనా ఎలాంటి గౌరవం ప్రదర్శించని కారణంగా 125 శాతం విధిస్తున్నట్లు, దాని మీద ఎలాంటి సంప్రదింపులు ఉండవని ట్రంప్ చెప్పటం మేకపోతు గాంభీర్యం తప్ప మరొకటి కాదు. యావత్ ప్రపంచం మీద పన్ను పోరు ప్రకటించిన అతగాడి నిర్వాకం కారణంగా స్టాక్‌మార్కెట్లు పతనమయ్యాయన్నది తెలిసిందే. మూడు నెలల వాయిదా గురించి కొద్ది రోజుల క్రితమే సామాజిక మాధ్యమంలో వచ్చిన వార్తలను ట్రంప్ యంత్రాంగం తోసి పుచ్చింది. మూడు నెలల వాయిదా ప్రకటనతో ప్రపంచ వ్యాపితంగా స్టాక్‌మార్కెట్లు కోలుకున్నాయి. చిత్రం ఏమిటంటే చైనా మీద విధించిన 125 శాతంపై వెనక్కు తగ్గేది లేదన్న తరువాత




కూడా చైనా స్టాక్ మార్కెట్లు మిగతా వాటితో పాటు గురువారం నాడు పెరిగాయి. ఈ పూర్వరంగంలో చైనా మీద ప్రతి సుంకాలు ఎందుకు ప్రభావం చూపలేదు? పర్యవసానాలు ఏమిటి? అసలు ట్రంప్ ఎందుకు వెనక్కు తగ్గాడనే చర్చ, విశ్లేషణలు ప్రారంభమయ్యాయి.మూడు నెలల వాయిదాకు దోహదం చేసిన అంశాలేమిటి? తమ మంత్రిత్వశాఖలు, వాణిజ్య ప్రతినిధితో

### 75 దేశాలు సంప్రదింపులు జరిపినట్లు ట్రంప్ చెప్పుకున్నాడు.

రిపబ్లికన్ పార్టీ ప్రజాప్రతినిధుల సమావేశంలో మాట్లాడుతూ మనకు ఫోన్లు చేస్తున్న దేశాల వారు ప్లీజ్ ప్లీజ్ సర్ ఒప్పందం చేసుకోండి, నేను ఏదైనా చేస్తాను అని చెబుతున్నారన్నాడు. అబద్ధాలు, గొప్పలు చెప్పటంలో ఆరితేరిన ట్రంప్ గురించి తెలిసినప్పటికీ%ొ%చైనా మాత్రం తగ్గేదేలే అని చెప్పింది. మిత్ర పక్షంగా ఉన్న ఐరోపా సమాఖ్య 23 బిలియన్ డాలర్ల మేరకు అమెరికా వస్తువుల మీద పన్ను విధించనున్నట్లు ప్రకటించింది, కెనడా కూడా అదే బాటలో ఉంది. మనం అటూ ఇటూ ఏదీ చెప్పకుండా గోడమీద పిల్లి వాటాన్ని ప్రదర్శిస్తున్నాం. ఎక్కువ పన్నులు విధించిన దేశాల నుంచి సరకులను మనదేశానికి దిగుమతి చేసుకొని వాటిని తిరిగి ఎగుమతి చేయవద్దని మన వాణిజ్య మంత్రి పియూష్ గోయల్ మన ఎగుమతిదార్లను హెచ్చరించారు. పిటిఐ వార్త మేరకు చైనా, ఇతర ఆసియన్ దేశాల సరకులను మన దేశం నుంచి ఎగుమతి చేయవద్దని చెప్పారట. అలా జరుగుతోందని గతంలో ఎన్నడూ మన ప్రభుత్వం చెప్పలేదు. ఇప్పుడు అలా మాట్లాడారంటే ఎవరి మెప్పు పొందేందుకో అర్థం చేసుకోవచ్చు. ఇక్కడ మరో సందేహం కూడా తలెత్తుతోంది. గతంలో అలా చేసి ఉంటే అసలు నిజంగా మన ఎగుమతులు పెంచామని బిజెపి పాలకులు కొట్టుకుంటున్న డబ్బా మీదనే అనుమానం వస్తోంది.అసలు పన్నుల వాయిదా నిర్ణయానికి దారితీసిందేమిటి? మొదటి కారణంగా చెప్పుకోవాలంటే ఏప్రిల్ ఐదున 150 సంస్థల పిలుపు మేరకు 20 లక్షల మంది జనం నిరసన ప్రదర్శనలు చేశారు. వెనక్కు తగ్గకపోతే మరింత పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. తొలుత మద్దతు ప్రకటించిన ద్రవ్య పెట్టుబడిదారులు, ఇతరులు కూడా పర్యవసానాలను చూసి వైఖరి మార్చు కుంటున్నారు. ఒక్కరంటే ఒక్క ఆర్థికవేత్త కూడా సానుకూలంగా మాట్లాడిన ఉదంతం లేదు. ట్రంప్ అధికారానికి వచ్చిన తరువాత భారీగా పెరుగుతుందని ఆశించిన ఎలన్ మస్క్ సంపద ఇప్పటి వరకు 135 బిలియన్ డాలర్లు హరించుకుపోయింది. చైనా సహా ఎవరి మీదా పన్నులు వేయవద్దని, పునరాలోచించాలని ట్రంప్‌ను మస్క్ గట్టిగా కోరినట్లు వాషింగ్టన్ పోస్టు పత్రిక రాసింది. చైనా వెనక్కు తగ్గకపోగా ఐరోపా సమాఖ్య కూడా ప్రతిఘటనకు పిలుపు ఇచ్చింది. పన్నుల విధింపులో కీలక పాత్ర పోషించిన సలహాదారు పీటర్ నవారో, మరో కీలక సలహాదారు ఎలాన్ మస్క్ వీధులకెక్కి విమర్శించుకుంటున్నారు. ఈ పరిణామాలతో గోడ మీద పిల్లులు కూడా వ్యతిరేక శిబిరంలో చేరే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. స్వదేశంలో పెట్టుబడులు పెట్టి వస్తూత్పత్తి చేయాలన్న పిలుపుకు పెద్ద స్పందన కనిపించటం లేదు. మూడు నెలల కాలంలో లొంగుబాటును ప్రదర్శించే దేశాల మీద కొన్ని ఒప్పందాలను రుద్ది లబ్ధి పొందే ఎత్తుగడ కూడా దీని వెనుక ఉండవచ్చు. ఈ వ్యవహారం కూడా త్వరలోనే బట్టబయలు కానుంది, ఎవరు ఎలా స్పందిస్తారో తెలియదు. ఒకడుగు వెనక్కు వేసిన ట్రంప్‌ను దారికి తేవాలంటే అమెరికన్లు మరింతగా వీధుల్లోకి రావాలి. బాధిత దేశాలన్నీ సమైక్యం కావాల్సిన అవసరం ఉంది. పోరాడే వారే కాదు, జయచంద్రులు కూడా ఉన్నారు. ద్రోహానికి పాల్పడిన జయచంద్రను ఉపయోగించుకున్న వారే చివరికి హతమార్చారన్న కథ పునరావృతం అవుతుందా? చూద్దాం!

# కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షపాత ప్రభుత్వం

## తెలంగాణ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి



**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి:**

కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల ప్రభుత్వమని, రైతుల సంక్షేమం కోసం సిఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం గత 15 నెలల కాలంలో 50 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసిందని, తెలంగాణ రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి అన్నారు. శుక్రవారం నాడు సూర్యాపేట మండలం టేకుమట్ల గ్రామంలో ఐకెపి -1 కేంద్రాన్ని పటేల్ రమేష్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ రైతుల కోసం పనిచేస్తుందని, గతంలో వైఎస్ రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రి గా వున్న కాలంలో రైతుల నుండి నేరుగా ధాన్యం కొనుగోలు చేయడానికి, ధాన్యం కొనుగోలులో దళారుల పాత్ర లేకుండా చేయడానికి ప్రతి గ్రామంలో ఐకెపి కేంద్రాలు ఏర్పాటు చేసి స్థానిక పొదుపు సంఘాల మహిళలకు కేంద్రాల నిర్వహణ భాధ్యతలు అప్పగించారని అన్నారు. నేడు సిఎం రేవంత్ రెడ్డి ప్రతి గ్రామంలో రెండు, మూడు ఐకెపి కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నారని, దొడ్డు రకం ధాన్యానికి క్వింటాల్ కు 2320 రూపాయలు మద్దతు ధర నిర్ణయించారని కాబట్టి గ్రామ రైతులు ఐకెపి కేంద్రానికి తాము పండించిన ధాన్యాన్ని తేమ, మట్టిపెళ్లలు లేకుండా తీసుకుని వచ్చి మద్దతు ధర పొందాలని అన్నారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రం కాబట్టి రైతులు, ఐకెపి కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్, పసిసి అధికార ప్రతినిధి ధరావత్ వెంకన్న నాయక్, మాజి ఎంపిటిసి చింతా కేశవులు, 'సిసి సునీత, తండు శ్రీనివాస్, దాసరి నతాని, దయాకర్, దాసరి హేమలత, సూరారపు మంజుల, రైతులు పాల్గొన్నారు.

# మహిళల చదువుతోనే సమాజం అభివృద్ధి

## జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**సూర్యాపేట, అక్షిత ప్రతిరిది:**

సమాజంలో విద్యకి చాలా ప్రాధాన్యత లభిస్తుందని జ్యోతిబా పూలే గుర్తించారని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు.సూర్యాపేట పట్టణం లో శుక్రవారం నిర్వహించిన మహాత్మా జ్యోతిబా పూలే 199 వ జయంతి ఉత్సవ కార్యక్రమం లో తెలంగాణ టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి తో కలిసి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమాజంలో విద్య వలన ప్రాధాన్యత, గుర్తింపు లబిస్తుందని గుర్తించిన మొదటి వ్యక్తి పూలే అని , ఆనాటి కాలంలో అస్పృశ్యత, లింగ వివక్షత ఉండేదని వాటిని నిర్మూలించేందుకు, వితంతువులకి పునర్వివాహం చేసేందుకు జ్యోతిబా పూలే ఎంతగానో కృషి చేసారని అన్నారు.మహిళ సాధికారత లభిస్తే వారు సమాజానికి ఆలంబనగా నిలుస్తారని నమ్మి మహిళలు చదువుకుంటేనే సమాజం బాగుపడుతుందని జ్యోతి బాపూలే సోదరికి,భార్య సావిత్రి బాపూలేకి చదువు చెప్పి మొదటి మహిళల ఉపాధ్యాయురాలుని తయారుచేయటంతో మొదటి అడుగు వేశారని వారిని ఆదర్శంగా తీసుకొని నేటి మహిళలు అంతరిక్ష యాత్రలు చేసే స్థాయి కి ఎదిగినారని తెలిపారు.జ్యోతిబా పూలే ఆశయాలు అమలులో భాగంగా నేడు కార్పొరేట్ పాఠశాలలకి దీటుగా ప్రభుత్వ పాఠశాలలో ఉన్నత అర్హతలున్న ఉపాధ్యాయులచే నాణ్యమైన విద్యను బోదిస్తున్నామని, ఉచితంగా యూనిఫారం, పుస్తకాలు, నోట్ బుక్స్ నాణ్యమైన భోజనం, ఆర్ ఓ త్రాగునీరు అందిస్తున్నామని, జిల్లాలో 13 ప్రాథమిక పాఠశాలలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెంట్ ని ఉపయోగించి చదువు చెప్పటం జరుగుతుందని,ఉన్నత పాఠశాలలో డిజిటల్ బోర్డులు ద్వారా బోదించటం జరుగుతుందని తెలిపారు. పాఠశాలకి వెళ్ళని విద్యార్థులని గుర్తించి వచ్చే విద్యా సంవత్సరం నాటికి అందరిని పాఠశాలలో చేర్పించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని తెలిపారు.జిల్లాలో చదువు రాని విద్యార్థులు ఉండకూడదని అన్నారు.మనం అందరం తెలిసిన విద్యార్థులని ఎలా చదువుతున్నారో అడిగి తెలుసుకోవాలని మంచిగా చదివే వారికి ఏదైనా బహుమతి ఇచ్చి ప్రోత్సాహించాలని సూచించారు.తదుపరి టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి మాట్లాడుతూ అంటరానితనం నిర్మూలించేందుకు, మహిళల విద్య , విద్య ద్వారానే సమాజంలో మార్పు వస్తుందని,అట్టడుగు వర్గాల ప్రజలను ఉన్నత స్థానానికి చేర్చేందుకు జ్యోతిబా పూలే ఎంతగానోకృషిచేసారని,జ్యోతిబా పూలే ఆశయాలు సాధించిన రోజునే మనం వారికి నిజమైన నివాళులు అర్పించినట్లు అవుతుందని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం బాపూలే గారి అడుగుజాడల్లో నడుస్తూ కులగణన చేసిందని, బడుగు బలహీన వర్గాలకు రాజ్యాంగ ఫలాలను అందించాలని అన్ని రంగాలలో 42 శాతం అమలు చేసేందుకు అసెంబ్లీ లో చట్టం చేసి పార్లమెంట్ కి పంపటం జరిగిందనితెలిపారు.అనంతరం బి సి ఉద్యోగుల డైరీని కలెక్టర్ చేతుల మీదుగా ఆవిష్కరించారుఈ కార్యక్రమం లో జిల్లా ఎస్పి నరసింహ, అదనపు కలెక్టర్ పి రాంబాబు,జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ వి రామారావు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శ్రీనివాస్,బి సి అభివృద్ధి అధికారి శ్రీనివాస్ నాయక్, కుల సంఘ పెద్దలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.





www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

## ఆట



# ఆర్సీబీపై రాహుల్ ఫుల్ ఫైర్

**అక్షిత ప్రతినిధి :**

చిన్నస్వామి వేదికగా రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో గురువారం జరిగిన మ్యాచ్?లో దిల్లీ క్యాపిటల్స్ 6వికెట్ల తేడాతో గ్రాండ్ విక్టరీ కొట్టింది. ఈ విజయంలో దిల్లీ ప్లేయర్ కేఎల్ రాహుల్ (93లి పరుగులు) కీలక ఇన్నింగ్స్?తో అదరగొట్టాడు. తనదైన క్లాస్ బ్యాటింగ్?తో ఆర్సీబీకి విజయాన్ని దూరం చేశాడు. అయితే గ్రౌండ్?లో ఎప్పుడూ సైలెంట్?గా ఉండే రాహుల్ తాజా మ్యాచ్? అనంతరం ఉగ్రరూపం చూపించాడు. విన్నింగ్ షాట్ బాదిన తర్వాత అతడు అగ్రెసివ్?గా సంబరాలు చేసుకున్నాడు. బ్యాట్?తో మైదానంలో సర్కిల్? గీస్తూ, 'ఇది నా హోం గ్రౌండ్' అని అర్థం వచ్చేలా సెలబ్రేషన్స్ చేసుకున్నాడు. ఈ సమయంలో రాహుల్ ఫుల్ ఫైర్?లో కనిపించాడు. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్?గా మారింది. ఈ సంబరాలు ఎవరిని ఉద్దేశించి చేసుకున్నాడో అంటూ నెట్టింట చర్చ మొదలైంది. మరోవైపు 'లోకల్ బాయ్ రాహుల్' అంటూ నెటిజన్లు



కామెంట్లు పెడుతున్నారు. అయితే చిన్నస్వామి తన హోం గ్రౌండ్? అని, ఇక్కడ ఎలా ఆడాలో తనకు బాగా తెలుసని రాహుల్ మ్యాచ్ అనంతరం చెప్పాడు. ' స్టేడియం చిన్నదే కానీ, పిచ్ మాత్రం ఛాలెంజింగ్?గా. తొలుత 20 ఓవర్లు వికెట్ కీపింగ్ చేయడం వల్ల నాకు కలిసొచ్చింది. ఇక్కడ ఎలా ఆడాలో అర్థమైంది. బంతి నెమ్మదిగా వస్తుందని అనిపించింది. మంచి ఓపెనింగ్ దక్కితే చాలని అనుకున్నా. నేను భారీ షాట్లు ఆడేందుకు ప్రయత్నిస్తే వారికి ఏది టార్గెట్ అవుతుందనేది తెలుసు. అందుకే మొదట్లో నెమ్మదిగా ఆడాల్సి వచ్చింది. నా క్యాచ్‌ను వదిలేయడం కూడా కలిసొచ్చింది. ఇది నా గ్రౌండ్. నా హోమ్. నాకంటే ఇంకెవరికి ఇక్కడి పరిస్థితులు తెలుస్తాయి. చిన్నస్వామిలో ఆడడాన్ని ఎప్పుడూ ఆస్వాదిస్తా' అని రాహుల్ అన్నాడు. ఇక మ్యాచ్ విషయానికొస్తే, ఆర్సీబీ నిర్దేశించిన 164 పరుగుల టార్గెట్?ను దిల్లీ 17.5 ఓవర్లలోనే ఛేదించింది. రాహుల్ (91), ట్రిస్టన్ స్టబ్స్ (38లి) రాణించారు. అంతకుముందు బ్యాటింగ్ చేసిన ఆర్సీబీ 20 ఓవర్లలో 7 వికెట్లకు 163 పరుగులు చేసింది.

# రెగ్యులర్ కెప్టెన్ గా ధోనీ బరిలోకి

**అక్షిత ప్రతినిధి :**

చెన్నై సూపర్ కింగ్స్ కెప్టెన్ గా ఎంఎస్ ధోనీ నియమితులైన సంగతి తెలిసిందే. మోచేతి గాయం కారణంగా రెగ్యులర్ కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ ఈ సీజన్ మొత్తానికి దూరమయ్యాడు. ఈ సీజన్ లో చెన్నై అంతంతమాత్రంగానే ఆడుతోంది. అటు బౌలర్ల వైఫల్యంతోపాటు, ఇటు మిడిలార్డర్ విఫలం కావడం, వేగంగా పరుగులు సాధించలేక పోవడం ఆ జట్టుకు శాపంగా మారాయి. బ్యాటింగ్ లో రుతురాజ్ ఒక్కడే రాణిస్తున్నాడు. తాజాగా అతను కూడా దూరం కావడంతో మూలిగే నక్కపై తాటిపండు పడ్డట్లు.. చెన్నై పరిస్థితి దీనంగా మారిపోయింది. దీంతో ఆ జట్టు బ్యాటింగ్ ఆర్డర్ కూర్పుపై పలు సందేహాలు నెలకొంటున్నాయి. ముఖ్యంగా రుతురాజ్ ను భర్తీ చేసే ఆటగాడు ఎవరా..? అని ప్రశ్నలు ఎదురవుతున్నాయి. రుతురాజ్ గైర్హాజరీలో రాహుల్ త్రిపాఠిని తప్పనిసరిగా టాపార్డర్ లో ఆడించాల్సిన పరిస్థితిలో సీఎస్కే నిలిచింది. తొలి మూడు మ్యాచ్ ల్లో ఓపెనర్ గా బరిలోకి దిగిన రాహుల్.. పూర్తిగా నిరాశ పర్చాడు. ఆ తర్వాత అతడిని పక్కన పెట్టారు. అయినప్పటికీ, ప్రస్తుత పరిస్థితుల్లో తనకు తుదిజట్టులో చోటు దక్కడం ఖాయంగా మారింది. ఫామ్ కోల్పోయి తంటాలు పడుతున్న రాహుల్ నిరూపించుకోవాల్సిన అవసరం ఉంది. ఇక సీఎస్కే మిడిలార్డర్లో మార్పులు, చేర్పులు కూడా అనివార్యమయ్యాయి. మరో సీనియర్ ప్లేయర్ దీపక్ హూడా ను జట్టులోకి తీసుకోని పరిస్థితి నెలకొంది. అతను కూడా ఫామ్ కోల్పోయి ఇబ్బందులు పడుతున్నాడు. వీరిద్దరూ కాదనుకుంటే ఢిల్లీకి చెందిన యువ ప్లేయర్ వనీశ్ బేడీ, ఆంధ్ర





కుర్రాడు షేక్ రషీద్ లను ఆడించవచ్చు. రుతురాజ్ కు రీప్లేస్మెంట్ గా ఎవరినైనా తీసుకునే అవకాశముంది. మరోవైపు ఈ సీజన్లో ఐదు మ్యాచ్ లు ఆడిన చెన్నై.. నాలిగింటిలో ఓడిపోయి, ఒక్కదానిలోనే విజయం సాధించింది. మిగతా తొమ్మిది మ్యాచ్ ల్లో కనిసం ఏడు మ్యాచ్ ల్లో విజయం సాధిస్తేనే ప్లే ఆఫ్ బరిలో ఉంటుంది. ఇక రుతురాజ్ దూరం కావడంతో జట్టును నడిపే భారం ధోనీపైనే పడింది. 2008 నుంచి 2023 వరకు అప్రతిహతంగా చెన్నైని నడిపించిన ధోనీ.. జట్టుకు ఐదు టైటిల్స్ అందించాడు. ఇక గత సీజన్ నుంచి పగ్గాలు రుతురాజ్ కు అందించగా, కనీసం జట్టు ప్లే ఆఫ్స్ కు కూడా చేరలేదు. మధ్యలో కూడా ఒకసారి రవీంద్ర జడేజాను కెప్టెన్ చేయగా, అప్పుడు కూడా జట్టు అట్టడుగు స్థానంలో నిలిచింది. అప్పుడు కూడా ధోనీనే జట్టు పగ్గాలు చేపట్టాడు. ఇక కొత్త సారథిపై జట్టు కెప్టెన్ స్టీఫెన్ ఫ్లెమింగ్ విశ్వాసం వ్యక్తం చేశాడు. జట్టు క్లిష్ట పరిస్థితులో ఉన్నప్పుడు ఆదుకునేందుకు తనెప్పుడు సిద్దంగా ఉంటాడని, తాజాగా మరోసారి తన నుంచి అలాంటి స్పందన వచ్చిందని పేర్కొన్నాడు. ఏదేమైనా తలా ధోనీ కెప్టెన్ గా రాకతోనైనా సీఎస్కే పరిస్థితి మెరుగు పడుతుందని సగటు చెన్నై అభిమాని ఆశపడుతున్నాడు. ఇక శుక్రవారం డిఫెండింగ్ చాంపియన్ కోల్ కతా నైట్ రైడర్స్ జట్టుతో మ్యాచ్ ద్వారా రెగ్యులర్ కెప్టెన్ గా ధోనీ బరిలోకి దిగుతున్నాడు.



# ఇన్‌సైడర్ ట్రేడింగ్..

## ట్రంప్ టారిఫ్‌ల వాయిదాకు కారణం అదేనా?

## టారిఫ్‌ల వాయిదా వెనుక అనుమానాలు

## స్వలాభం కోసమేనా అమెరికా అధ్యక్షుడి ప్రతీకార సుంకాలు

## ఇంటా, బయట పెద్దగా వెల్లువెత్తుతున్న ఆరోపణలు

## 'యూ-టర్న్'కు ముందు అసలేం జరిగింది?

సంచలన నిర్ణయాలతో ఎప్పుడూ వార్తల్లో నిలిచే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. మరోసారి హెడ్‌లైన్స్‌కు ఎక్కాడు.
ప్రతీకార సుంకాలంటూ గతకొద్ది రోజులుగా హల్‌చల్ చేసిన అగ్రరాజ్యాధినేత.. ఒక్కసారే మనసు మార్చుకున్నారు. అడ్డగోలు టారిఫ్‌లతో అల్లకల్లోలం సృష్టించి.. ఇప్పటికైతే ఏం కాదులే అని ముగించేశారు.అయితే దీని వెనుక ట్రంప్ స్వప్రయోజనాలే ఉన్నాయన్న విమర్శలు ఇప్పుడు గట్టిగా వినిపిస్తుండటం గమనార్హం. అమెరికన్ బాస్ ఇన్‌సైడర్ ట్రేడింగ్‌కు పాల్పడ్డారన్న ఆరోపణలు ప్రస్తుతం ఆ దేశాన్నేకాదు.. యావత్తు ప్రపంచాన్నే నివ్వెరపోయేలా చేస్తున్నాయి.

**వాషింగ్టన్, అక్షిత ప్రతినిధి :**

అమెరికాను ప్రపంచ దేశాలు అక్రమంగా దోచుకుంటున్నాయి.. ఇక ఊరుకోబోం.. మా దగ్గర్నుంచి ఇన్నాళ్లూ వసూలు చేసినదాన్ని తిరిగి తీసుకుంటాం.. నా దేశ ప్రయోజనాలకే నేను పెద్దపీట వేస్తాను.. ఈ విషయంలో వెనకడుగు వేసే ప్రసక్తే లేదు ఇవి.. దాదాపుగా గత నెల రోజుల నుంచి అగ్రరాజ్యం అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యలు, సృష్టించిన హంగామా. అయితే ఈ నెల 2న తమ వాణిజ్య భాగస్వాములపై కొత్త టారిఫ్‌లను ప్రకటించి, 9వ తేదీ నుంచి అమల్లోకి వస్తాయన్న ట్రంప్.. అనూహ్యంగా ఆఖరి నిమిషంలో యూ-టర్న్ తీసుకున్నారు. చైనా మినహా మిగతా దేశాలపై టారిఫ్‌లను 90 రోజులపాటు నిలుపుదల చేస్తున్నట్టు చెప్పారు. కానీ ఈ నిర్ణయానికి ముందు ట్రంప్ తన సోషల్ మీడియాలో రాసిన రాతలు.. ఇప్పుడు ఆయనపై ఇన్‌సైడర్ ట్రేడింగ్ ఆరోపణల్ని రేకెత్తిస్తున్నాయి.

### ఇదీ సంగతి..

టారిఫ్‌ల వాయిదాకు కొద్దిగంటల ముందు ట్రంప్ తన సోషల్ మీడియాలో చేసిన వ్యాఖ్యలు.. అమెరికాసహా అన్ని దేశాల స్టాక్ మార్కెట్లను పరుగులు పెట్టించాయి. బుధవారం అమెరికా స్టాక్ మార్కెట్లు మొదలైన కాసేపటికే సామాజిక మాధ్యమం 'ట్రూత్ సోషల్'పై 'ఇది కొనడానికి సరైన సమయం' అని పోస్ట్ చేశారు. ఆ తర్వాత 'డీజేటీ' అని కూడా పెట్టారు. ఇది జరిగిన 4 గంటల తర్వాత అదనపు టారిఫ్‌లను 90 రోజులు వాయిదా వేస్తున్నట్టు ట్రంప్ ప్రకటించారు.

### ఏంటీ డీజేటీ?

డీజేటీ అంటే ట్రంప్ మీడియా అండ్ టెక్నాలజీ గ్రూప్. టారిఫ్‌లను వాయిదా వేయాలని నిర్ణయించుకున్నాకే.. ఉద్దేశపూర్వకంగా డీజేటీ షేర్ల విలువను పెంచేందుకు ట్రంప్ ఈ రకమైన పరోక్ష సంకేతాలను ఇచ్చారని ఇప్పుడు వినిపిస్తున్న ప్రధాన ఆరోపణ. ఇందుకు తగ్గట్టే డీజేటీ షేర్ విలువ కూడా 22 శాతం వరకు పెరిగింది. ఈ క్రమంలోనే ఈ మొత్తం వ్యవహారంపై దర్యాప్తు చేయాలని డెమొక్రటిక్ పార్టీ సెనేటర్ ఆడమ్ చిఫ్ డిమాండ్ చేశారు. ఇదో ఇన్‌సైడర్ ట్రేడింగ్ కుంభకోణమని డెమొక్రాటిక్ సెనేటర్ క్రిస్ మర్ఫీ కూడా ఆరోపించారు.

### చైనాపై 145

### శాతానికి సుంకాలు

చైనాపై అమెరికా ప్రతీకార సుంకాలు 145 శాతానికి చేరాయి. ఇప్పటికే 125 శాతంగా ఉన్న ఈ అదనపు టారిఫ్‌లు.. గురువారం మరో 20 శాతం పెరిగాయి. ఫెంటానిల్ అక్రమ రవాణాలో చైనా పాత్ర ఉందన్న ఆరోపణలకుగాను ప్రత్యేకంగా 20 శాతం సుంకాలు వేస్తున్నట్టు ట్రంప్ తాజా అధికారిక ప్రకటనలో పేర్కొన్నారు.

### మళ్లీ నష్టాల్లోకి అమెరికా సూచీలు

రికార్డు స్థాయిలో దూసుకుపోయిన అమెరికా స్టాక్ మార్కెట్లు మళ్లీ నష్టాల్లోకి జారుకున్నాయి. వాణిజ్య యుద్ధానికి కొన్ని రోజులు విరామం ఇచ్చినప్పటికీ ఆ దేశ ఆర్థిక వ్యవస్థపై ప్రతికూల ప్రభావం చూపే అవకాశం ఉండటంతో మదుపరులు అమ్మకాలకు మొగ్గుచూపారు. డౌజోన్స్ ఏకంగా 1,500 పాయింట్లు లేదా 4 శాతం, నాస్‌డాక్ 5 శాతం నష్టపోయింది. అమెరికా ద్రవ్యోల్బణ గణాంకాలు అంచనావేసిన స్థాయి కంటే మెరుగైనవిగా ఉన్నప్పటికీ సూచీలు నష్టపోవడం విశేషం.



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

## బిజినెస్..

### టారిఫ్‌లపై ట్రంప్ వెనుకడుగుకు.. బాండ్ మార్కెట్లే కారణమా?

**వాషింగ్టన్, అక్షిత ప్రతినిధి :**

టారిఫ్‌లపై ట్రంప్ వెనుకడుగు వేయడానికి బాండ్ మార్కెట్లే కారణమా? అంటే అవుననే సమాధానాలే వినిపిస్తున్నాయి. అమెరికా ట్రెజరీ బాండ్లకు డిమాండ్ తగ్గి ఇన్వెస్టర్లు వాటిని కొనడానికి బదులుగా అమ్మకాలకు దిగుతుండటాన్ని గమనించామని ట్రంప్ చెప్పారు. వ్యాపారులు, పార్టీ నేతలు తాత్కాలికంగా టారిఫ్‌లను వాయిదా వేయాలని కోరినట్టు తెలుస్తున్నది. ఈ నేపథ్యంలోనే టారిఫ్‌ల వాయిదా. కాగా, టారిఫ్‌ల వాయిదాతో బుధవారం అమెరికా ప్రభుత్వ బాండ్ల రేట్లు 3.9 శాతం నుంచి 4.5 శాతానికి పెరిగాయి. బాండ్లకు డిమాండ్ తగ్గితే అమెరికాకు నిధుల సమీకరణ కష్టతరమవుతుంది. ప్రభుత్వ ఖర్చుల నిర్వహణకూ ఇబ్బందే. ఇది చివరకు మాంద్యానికి దారితీయవచ్చు.

**అంతర్జాతీయ మద్దతు కోసం చైనా**

ప్రతీకార సుంకాల నుంచి చైనాకు మినహాయింపునివ్వకపోవడంతో అమెరికాతో వాణిజ్య యుద్ధం మొదలైనెట్టైంది. చైనాపై అమెరికా టారిఫ్‌లు 145 శాతానికి పెరిగితే.. అమెరికాపైనా చైనా దీటుగానే స్పందిస్తు న్నది. అగ్రరాజ్యానికి వ్యతిరేకంగా అంతర్జాతీయ స్థాయిలో మద్దతు కూడగట్టే ప్రయత్నం చేస్తున్నది. అధిక సుంకాల ముప్పు ఉన్న యూరోపియన్ యూనియన్ సభ్య దేశాలతో సంప్రదింపులు చేస్తున్నది. అలాగే ఆగ్నేయాసియా దేశాల ప్రభుత్వాలతోనూ చర్చలకు సిద్ధమవుతున్నది. అయితే చైనాతో సత్సంబంధాలు లేకపోవడంతో భారత్, ఆస్ట్రేలియాలు ఈ అంశంపై దూరంగా ఉంటున్నాయి. టారిఫ్‌ల ప్రభావం లేని రష్యా, మరికొన్ని దేశాలూ ఇంతే. దీంతో చైనా ప్రయత్నాలు ఏ మేరకు ఫలిస్తాయో వేచిచూడాల్సిందే.

**చిన్న వ్యాపారులకు కష్టాలు**

అమెరికా-చైనా ట్రేడ్‌వార్ నేపథ్యంలో చిన్న వ్యాపారులకు పెద్ద దెబ్బే తగులుతున్నది. ముఖ్యంగా అమెరికాలో చిరు వ్యాపారులపై ఈ ప్రభావం భారీగానే ఉండనున్నది. మునుపు చైనా నుంచి దిగుమతి చేసుకున్న వస్తూత్పత్తులకు 26,000 డాలర్లు చెల్లిస్తే.. ఇప్పుడు వాటికే 3.5 లక్షల డాలర్లు చెల్లించాల్సి వస్తున్నది మరి. వ్యాపారి కన్నీటి పర్యంతమయ్యారు.

# నాంపల్లిలో ఘనంగా మహాత్మ జ్యోతి బాపులే జయంతి వేడుకలు



## – స్వేరో స్టూడెంట్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు ఆకుల పల్లి నరేష్

నాంపల్లి, అక్షిత న్యూస్:

నాంపల్లి మండల కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో శుక్రవారం స్వేరో స్టూడెంట్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఆకులపల్లి నరేష్ ఆద్వర్యంలో మహాత్మ జ్యోతి బాపులే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పలువురు ముఖ్య నాయకులు పాల్గొని దామెర మాజీ సర్పంచ్ దామెర యాదగిరి మాట్లాడుతు పూలే గొప్ప సంఘసంస్కరణ కర్త బడుగు బలహీనవర్గాల అభ్యున్నతి కొరకు పాటు పడ్డారు అని కొనియాడారు. అదే విధంగా ఉపాద్యాయులు గాదేపాక వేలాద్రి తిరుమణి శ్రీను మాట్లాడుతూ సావిత్రి జ్యోతి బాపులే పేదలకు మిషనరీస్ ద్వారా అందని ద్రాక్షలా ఉన్న విధ్యను అందించారు. అని స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో పి.పి.ఎల్ జిల్లా అధ్యక్షుడు అకులపల్లి శ్రీను, బక్క అమరేందర్, ఎదుల్ల యాదగిరి, మాజీ సర్పంచ్ అంజయ్య, పూల యాదగిరి ప్రవీణ్, కోటేష్, నాగర్జున, సైదులు, బాలరాజు పాల్గొన్నారు.

# ట్రిపుల్ఆర్ పనులు వేగవంతం చేయండి

## అధికారులకు సిఎం రేవంత్ ఆదేశం

హైదరాబాద్, అక్షిత న్యూస్:

రీజినల్ రింగ్ రోడ్డు పనులు వేగవంతం చేయాలని అధికారులను సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ఇప్పటికే దీనిపై గతంలో ఇచ్చిన సూచనల ఆధారంగా త్వరగా ప్రణాళికలు సిద్దం చేయాలన్నారు. అలాగే ఆర్ఆర్ఆర్ సమీపంలోనే భవిష్యత్ అవసరాలకు తగినట్లుగా డ్రైపోర్ట్ నిర్మాణానికి రూపకల్పన చేయాలని సూచించారు. ఆర్ఆర్ఆర్, జాతీయ రహదారులపై సీఎం సమీక్ష నిర్వహించారు. ప్రత్యేకించి రీజనల్ రింగ్ రోడ్డు, జాతీయ రహదారులపై అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్షించారు. ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, శ్రీనివాసరాజు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ఉన్నతాధికారులు సమీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా హైదరాబాద్–విజయవాడ గ్రీన్‌ఫీల్డ్ రహదారి నిర్మాణంపై దృష్టి సారించాలని అధికారులకు సీఎం సూచించారు. హైదరాబాద్ మెట్రో విస్తరణపైనా సమీక్షించిన సీఎం.. ఫ్యూచర్ సిటీ–వరకు మెట్రోను విస్తరించాలని నిర్ణయం తీసుకున్నట్లు– చెప్పారు. ఇందుకోసం ప్రతిపాదనలు తయారు చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు. మెట్రో రెండో దశ ప్రతిపాదనలు, కేంద్రం అనుమతులపైనా సమీక్షించిన సీఎం.. ఇందుకు సంబంధించిన పనులను వేగవంతం చేయాలన్నారు.

# గంజాయితో పట్టుబడిన ముగ్గురు యువకులను అరెస్ట్ చేసిన హన్మకొండ పోలీసులు




వరంగల్, అక్షిత బ్యూరో:

శుక్రవారం హన్మకొండ పోలీస్ హనుమాన్ టెంపుల్ పెగడపల్లి డబ్బాల వద్ద పెట్రోలింగ్ చేస్తూ ఉండగా ముగ్గురు యువకులు బైక్ పై అనుమానస్పదంగా ఉండగా యస్.ఐ, కె. కిశోర్ సిబ్బంది వారిని పట్టుకొని వారి వద్ద ఉన్న ప్లాస్టిక్ యూరియా సంచి ఓపెన్ చేసి చూడగా అందులో ఒక కవర్ లో ఎండు గంజాయిని స్వాధీనం చేసుకొని వారి ముగ్గురిని విచారించగా దేవునూరి సంజయ్ గంజాయి గురించి ఎంజాల శివరాం ను అడగగా శివరాం స్నేహితుడైన అఖిల్, గుర్రంపేట గ్రామం, వెంకటాపురం మండలం, ములుగు జిల్లా వాసి వద్ద దొరుకుతుందని తన ఫోన్ నంబర్ ఇవ్వగా, అతనికి ఫోన్ చేసి 3 కిలోల గంజాయి కావాలని అడగగా ఆ అఖిల్ అనే వ్యక్తి భూపాలపల్లి వద్దకి వస్తే ఇస్తాను అనగా అతడు చ్చిపిన వియడంగా నా మరో స్నేహితుడు భాగ్యరాజ్ తన స్కూటీ బండిపై భూపాలపల్లి కి వెళ్ళి అక్కడ అఖిల్ వద్ద 3 కిలోల గంజాయి కవర్ ఇవ్వగా వారికి డబ్బులు చెల్లించి ఇట్టి గంజాయి ఉన్న కవర్ ని తీసుకుని స్కూటీ డిక్కిలో పెట్టుకుని తిరిగి హన్మకొండకు వచ్చినారని. గంజాయి త్రాగే అలవాటు ఉన్న అతనికి వరుసకు తమ్ముడైన శివరాం కు అమ్మినాడని. ఇలా చాలా మంది గంజాయి త్రాగేవారికి అమ్మగా మిగిలిన గంజాయిని తీసుకుని శుక్రవారం సంజయ్, శివరాం మనోజ్ కుమార్ (గంజాయి త్రాగే వ్యక్తి) ఈ ముగ్గురు హనుమాన్ టెంపుల్, డబ్బల వద్దకు బజాజ్ పల్సర్ బైక్ పై రాగా పోలీస్ వారిని చూసి పరిపోవుటకు ప్రయత్నిస్తుండగా పోలీస్ వారు వారి ముగ్గుర్ని పరిపోతుండగా పట్టుకున్నారు. వీరు మరికొందరి కి ఇట్టి గంజాయిని తాగటానికి అమ్మి మిగితా గంజాయి ని అమ్ముటకు తాగుటకు హన్మకొండ లోని హనుమాన్ టెంపుల్ వద్దకు రాగా పోలీస్ వారిని చూసి పారిపోవుటకు ప్రయత్నించగా వీరిని పోలీస్ లు పట్టుకుని కేసు నమోదు చేశారు..

# ఘనంగా జ్యోతిరావు పూలే 198 జయంతి...!

జనగామ, అక్షిత ప్రతినిధి:



జనగామ జిల్లా బచ్చన్నపేట మండల కేంద్రంలో వివిధ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే198వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఇండియా ప్రజాబంధు పార్టీ కంటెస్టెంట్ ఎమ్మెల్యే గంధమల ఇస్తారు, మాజీ ఎంపీటీసీ నల్లగొని బాలకిషన్ గౌడ్, ఎమ్మార్పీఎ జిల్లా కార్యదర్శి అల్వాల రాజు, పాల్గొని జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించి.. మాట్లాడుతూ... సామాజిక అసమానతలను రూపుమాపిన సంఘసంస్కర్త అణగారిన వర్గాల ఆశాజ్యోతి బడుగు బలహీన వర్గాల స్ఫూర్తి ప్రదాత... మహాత్మ జ్యోతిరావు పూలే మహిళలకు చదువు నేర్పించాలనే సంకల్పంతో... తన భార్యకు చదువు నేర్పించి... తన ఇంటినే బడిగా మార్చిన గొప్ప మహనీయుడు... జ్యోతిరావు పూలే ఆయన జయంతి సందర్భంగా స్మరించుకోవలసిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఆయన ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో విహెచ్పిఎస్ మండల నాయకులు అల్వాల స్వామి, బిజెపి నాయకులు గణేష్, అంజయ్య, కుమారస్వామీ, తదితరులు పాల్గొన్నారు.

# పార్కిన్సన్ పై పరిజ్ఞానం పెంచేందుకు చింతల్ ప్రాణధారా ఆసుపత్రి సిబ్బంది వాకథాన్..

అక్షిత న్యూస్ / గాజులరామారం :

పార్కిన్సన్ వ్యాధిపై అవగాహన కల్పించేందుకు చింతల్ ప్రాణధారా న్యూరో స్పెషాలిటీ ఆసుపత్రి ఆధ్వర్యంలో డాక్టర్ మురళీ, డాక్టర్ సురేష్ రాజ్ నేతృత్వంలో శుక్రవారం ఉదయం "వాకథాన్" కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. వందలాది మంది ఆరోగ్యప్రేమికులు, రోగుల కుటుంబ సభ్యులు పాల్గొన్న ఈ నడక కార్యక్రమం పార్కిన్సన్ బాధితుల్లో కొత్త ఆత్మవిశ్వాసం నింపింది.




ఓ చిన్నారి మాటలు హృదయాలను తాకిన మధుర క్షణం




మద్దతు.సంఘీభావానికి కృతజ్ఞతలు

### పార్కిన్సన్ లక్షణాలపై అవగాహన అవసరం..

ఈ సందర్భంగా డాక్టర్ మురళీ మాట్లాడుతూ పార్కిన్సన్ అనేది నరాల వ్యవస్థపై ప్రభావం చూపే వ్యాధి. మొదట చేతులు, కాళ్లు కంపించడం తిమ్మిర్లు నడక మందగించడం, కండరాల గట్టితనం, మెల్లగా మాట్లాడటం వంటి లక్షణాలు కనిపిస్తాయి. వీటిని ముందుగానే గుర్తిస్తే చికిత్స ద్వారా నియంత్రించవచ్చు అని అన్నారు. డాక్టర్ సురేష్ రాజ్ మాట్లాడుతూ ఈ వ్యాధి బాధితులకు మానసిక ధైర్యమే అసలైన ఔషధం. వారిని ఒంటరిగా వదిలేయకుండా కుటుంబ సభ్యులు అండగా ఉండాలి. ఈ వాకథాన్ ద్వారా ఆ సందేశాన్ని అందించాలన్నదే మా లక్ష్యం" అని చెప్పారు.

ఈ వాకథాన్‌లో పది సంవత్సరాల బాలుడు శరత్ చెప్పిన మాటలకు అక్కడ ఉన్న వారి కండ్లు చెమర్చాయి . లిమా తాతయ్య నడవలేరు. తిండి తినాలన్నా నాన్న సాయం చేస్తాడు. ఈ వ్యాధి వాళ్లను ఎంత వేదిస్తుందో నాకు తెలుసు. అందుకే నేను నడిచాను, మా తాత కోసం అని చెప్పినప్పుడు అక్కడి వారంతా కదిలిపోయారు. వాకథాన్ అనంతరం జరిగిన అవగాహన శిబిరంలో పార్కిన్సన్ లక్షణాలు, నివారణ మార్గాలు, జీవనశైలిలో మార్పులు వంటి అంశాలపై నిపుణులు ప్రజలకు వివరించారు.

ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు హృదయపూర్వకంగా తోడ్పాటు అందించిన స్పాన్సర్లకు ప్రాణధార యాజమాన్యం ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది. వాకథాన్‌కు అవసరమైన అనుమతిని ఇచ్చి, కార్యక్రమం ప్రశాంతంగా జరిగేందుకు సహకరించిన జీడిమెట్ల పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ గడ్డం మల్లేశ్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సామాజిక బాధ్యతను సాకారం చేసిన ప్రతి ఒక్కరికి ప్రాణధార ఆసుపత్రి తరఫున హృదయపూర్వక కృతజ్ఞతలు...

# రాజ్యాంగ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత




రాయపర్తి అక్షిత ప్రతినిధి

మండలంలోని ఆరెగూడెం, కొలన్ పల్లి, జయరాం తండా, గ్రామాలలో శుక్రవారం జై బాపు, జై భీమ్, జై సంవిదాన్ ర్యాలీని ఈదులకంటి రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికిటీపీసీసీ మాజీ కార్యదర్శి బిల్లా సుదీర్ రెడ్డి హాజరయ్యారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్య పరిరక్షణకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. రాజ్యాంగం పై బీజేపీ చేస్తున్న కుట్రను ప్రజలకు వివరించారు. భారత రాజ్యాంగన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరి పై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ఈధుల కంటి రవీందర్ రెడ్డి నాయకులు కృష్ణమాచార్యులు, భూక్య సమ్మయ్య, ఆకుల సురేందర్రావు, ఉల్లెంగుల నరసయ్య, రెంటాల గోవర్ధన్ రెడ్డి, ఎసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, పాల్వంచ కోటేశ్వర్, ఎండి ఉస్మాన్, పీరని ప్రవీణ్, ఐ రెడ్డి ఎల్లారెడ్డి, గిరగాని రాజు, ఎండి అఫ్రోజ్ ఖాన్, గారె బిక్షపతి, నాగేశ్వరరావు, ఆరెగూడెం, కొలన్ పల్లి, జయరాం తండా గ్రామాల పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువజన నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభించిన చైర్మెన్!



అక్షిత ప్రతినిధి ఆర్మూర్:

ఆర్మూర్, ప్రాథమిక వ్యవసాయ సహకారసంఘం గోవింద్ పెట్, లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సంఘ చైర్మన్ బంటు మహిపాల్, ప్రారంభించరు. రైతులు వారిని కోయగానే వడ్లను ఆరబెట్టి తీసుకురావాలని ప్రభుత్వ నియమ నిబంధనలు పాటించాలని రైతులకు పలు సూచనలు ఇచ్చారు. ఇట్టి కార్యక్రమంలో డైరెక్టర్లు లక్కారం సాగర్, దార్ల గంగారం, సెక్రెటరీ బొడ్డు రమేష్, మాజీ ఎంపీటీసీ యాళ్ల రాజ్ కుమార్ , మాజీ ఉప సర్పంచ్ బండమీది గంగాధర్, గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు పాపయ్య గంగాధర్ , బండమీద అజయ్, బేల్దారి గంగారెడ్డి, అప్పల మహేష్, ఏ ఈ ఓ అలేఖ్య సంఘ సిబ్బంది శ్రావణ్, ప్రశాంత్, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# కోదాడ బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి.....

కోదాడ అక్షిత ప్రతినిధి

కోదాడ బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఎన్నికల అధికారి పాలేటి నాగేశ్వరరావు అధ్యక్షుడు చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి తో పాటు కార్యవర్గంతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఉపాధ్యక్షుడిగా ఉయ్యాల నరసయ్య, ప్రధాన కార్యదర్శిగా రామిశెట్టి రామకృష్ణ, జాయింట్ సెక్రెటరీ ఎండి నయీమ్, లైబ్రరీ సెక్రటరీ, షేక్ కరీముల్లా, ట్రెజరర్ కోడూరి వెంకటేశ్వరరావు, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ బండారు రమేష్ బాబు, లేడీ రిప్రజెంటివ్ ధనలక్ష్మి, ఈసీ మెంబర్లు ఎన్ కృష్ణమూర్తి, వెంకటాచలం, ఎడ్లపల్లి వెంకటేశ్వర్లు, హుస్సేన్, నవీన్ కుమార్, కే మురళి లతో ఎన్నికల అధికారి పాలేటి నాగేశ్వరరావు ప్రమాణ స్వీకారం చేయించి ధ్రువపత్రాలను అందజేశారు. అనంతరం నూతన కార్య వర్గానికి శుభాకాంక్షలు తెలుపుతూ పలువురు శాలువా పూల బొకేలతో ఘనంగా సన్మానించారు.



ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, కేఎల్ఎన్ ప్రసాద్, మాజీ అధ్యక్షులు ఎస్ ఆర్ కె మూర్తి, సుధాకర్ రెడ్డి, నాలం రాజన్న, కందుల కోటేశ్వరరావు, షేక్ బషీర్, వంటి పులి వెంకటేష్, గట్ల నరసింహారావు, రామిరెడ్డి, గాలి శ్రీనివాస్ నాయుడు, ఈదుల కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు...

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందరికీ ఆదర్శవంతుడు

## ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ

చేర్యాల, అక్షిత ప్రతినిధి:



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించి అందరికీ ఆదర్శవంతుడిగా నిలిచారని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ అన్నారు. శుక్రవారం రాత్రి చేర్యాల మండలం శభాష్ గూడెం గ్రామంలో మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కొమ్మురవి తో కలిసి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్ర ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా మందకృష్ణ మాట్లాడుతూ అంబేద్కర్ అంటరాని కులంలో పుట్టి గొప్ప చదువులు చదివి న మహానీయుడు బాబాసాహెబ్ అంబేద్కర్, ఆయన పుట్టినప్పటి నుండి కనుమూసే వరకు బ్రాహ్మణ మనువాద



తో కుల వ్యవస్థలో ఎన్నో అవమానా ఎదుర్కొని మొక్కవోని ధైర్యంతో ముందుకు సాగాడ అని అన్నారు. ఈ దేశంలో అన్ని వర్గాలు ఎదుర్కొంటున్న బాధలను కళ్లారా చూసి, ఈ జాతులకు సామాజికంగా సాంస్కృతికంగా రాజకీయంగా చైతన్యం చేయడం కోసం రాజ్యాంగాన్ని ఏర్పాటు చేసి ఆయన ఎంతో కృషి చేశాడు, మనిషిగా పుట్టిన మనిషిగా చూడలేని షెడ్యూల్ కులాలు షెడ్యూల్ తెగలు ఇతర వెనుకబడిన అట్టడుగు కులాలకు సమాజంలో వేదనకు గురవుతున్న స్త్రీల కోసం బిల్లును రూపొందించి పార్లమెంటులో ప్రవేశపెడితే ఆ బిల్లును అగ్రకుల పార్టీలు ఆమోదించకపోవడంతో తన కేంద న్యాయశాఖ మంత్రి పదవికి రాజీనామా చేసి మహిళలకు కోసం పోరాడిన గొప్ప వ్యక్తి అని, బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను అందరికీ ఆదర్శవంతుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా అధ్యక్షులు కొంగరి వెంకటేష్ మావో, వివిధ మండల, జిల్లాల నుండి ఎమ్మార్పీఎస్ నాయకులు మరియు శభాష్ గూడెం గ్రామ అంబేద్కర్ ఆది జాంబవ యువజన సంఘం అధ్యక్షులు రాజ్యం గారి పోశయ్య, సభ్యులు బొడ్డు బిక్షపతి, రాజుపేట జాన్, గంగి బాబు, మేకల రాజు, జేరిపోతుంది నరసింహులు, నాగేషు, ప్రభాకరం, కర్ణాకర్, ప్రకాశం, చందు, దానియేలు, కరుణాకర్, రవి, సందీప్ పాల్గొన్నారు.

# ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి

చేర్యాల, అక్షిత ప్రతినిధి: మహాత్మా జ్యోతిరావు పూలే 198వ జయంతి పురస్కరించుకొని శనివారం చేర్యాల పట్టణ అంబేద్కర్ విగ్రహం వద్ద మాల మహానాడు ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుట్టి సత్యనారాయణ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల స్త్రీలకు విద్యను అందించడానికి, తన భార్యకు చదువు చెప్పి ఆమె ద్వారా బడుగు బలహీన వర్గాల స్త్రీలకు చెప్పించడం జరిగింది. అందరూ చదువుకుని సంపూర్ణ అక్షరాస్యతను సాధించడమే ఆయనకు నిజమైన నివాళి అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమం డివిజన్ అధ్యక్షులు చింతల విజయ్ కుమార్, గుస్క రామదాసు రిటైర్డ్ ఉద్యోగాలు, నియోజకవర్గ ఇన్చార్జి శ్రీరా%శీ% వెంకటేష్, జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి చంద శ్రీకాంత్, పట్టణ మహిళ అధ్యక్షురాలు గుస్క వాసంతి, మండల నాయకులు గుస్క గోవర్ధన్, కమలాపురం రమేష్, ఎనమల్ల యాదమ్మ, సత్తయ్య, శేఖర్, శ్రీనివాస్, బాబురావు, మహాదేవులు, సిద్ధి లింగం, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
www.aakshitha.com





## సినిమా విడుదలైన 8 గంటల్లోనే అజిత్ మూవీ హెచ్ డీ ప్రింట్ లీక్..

ఈ రోజుల్లో సినిమా ఇండస్ట్రీకి లీకుల బెడద, పైరసీ పెనుభూతాలుగా మారాయి. ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా కూడా ఏదో రకంగా మూవీ ఇంటర్నెట్‌లోకి వచ్చేస్తుంది. ఆన్‌లైన్‌లో సినిమాను లీక్ చేయకూడదని చిత్రబృందం కోర్టుకు వెళ్లినా, కొత్త సినిమాల లీకేజీలు యదేచ్ఛగా సాగుతున్నాయి. తక్కువ బడ్జెట్‌తో తీసే సినిమాలు కాస్త లేట్‌గా ఇంటర్నెట్‌లోకి వస్తున్నా, పెద్ద హీరోల సినిమాలు మాత్రం రిలీజైన కొద్ది గంటలలోనే ఇంటర్నెట్ లోకి వస్తుండడం అందరికి షాకింగ్‌గా మారింది. ఇలా లీక్ కావడం వలన కోట్లు పెట్టుబడి పెట్టి సినిమాలు తీసే సంస్థలు వసూళ్ల పరంగా అనేక సమస్యలని ఎదుర్కొంటున్నారు. తాజాగా అజిత్ నటించిన గుడ్ బ్యాడ్ అగ్లీ సినిమా విడుదలైన 8 గంటల్లోనే ఇంటర్నెట్‌లోకి వచ్చేసింది.




## పూరి చిత్రంలో టబు

గత కొంతకాలంగా హిందీ చిత్రసీమకే పరిమితమైంది సీనియర్ కథానాయిక టబు. సినిమాల విషయంలో సెలెక్టివ్‌గా ఉంటూ వినూత్న కథాంశాల్లో నటిస్తున్నది. 'అల వైకుంఠపురములో' తర్వాత ఆమె మరే తెలుగు సినిమాలో నటించలేదు. దాదాపు ఐదేళ్ల విరామం తర్వాత టబు తెలుగు ఇండస్ట్రీలోకి రీఎంట్రీ ఇవ్వనుంది. వివరాల్లోకి వెళితే.. పూరి జగన్నాథ్ దర్శకత్వంలో విజయ్ సేతుపతి కథానాయకుడిగా ఓ చిత్రం తెరకెక్కబోతున్న విషయం తెలిసిందే. ఉగాది సందర్భంగా ఈ సినిమా ప్రకటన వెలువడింది. ఈ పాన్ ఇండియా చిత్రాన్ని జూన్‌లో సెట్స్ మీదకు తీసుకెళ్లనున్నారు. ఇందులో టబు కీలక పాత్రలో నటించనున్నట్లు గురువారం మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. కథాగమనంలో ఆమె పాత్రకు చాలా ప్రాముఖ్యత ఉంటుందని తెలిపారు. విజయ్ సేతుపతిని మునుపెన్నడూ చూడని విధంగా సరికొత్త పంథాలో ఆవిష్కరిస్తూ దర్శకుడు పూరి జగన్నాథ్ స్క్రిప్ట్ సిద్ధం చేశారని, ఈ కథ విన్న వెంటనే టబు సినిమాలో నటించేందుకు అంగీకరించిందని చిత్ర బృందం వెల్లడించింది. ఈ చిత్రానికి నిర్మాతలు: పూరి జగన్నాథ్, ఛార్మికౌర్, రచన–దర్శకత్వం: పూరి జగన్నాథ్.

## ఏది ఇష్టమో చెప్పలేను!

'తరచుగా అడిగే ప్రశ్న' ఇదేనంటూ అగ్ర కథానాయిక దీపికా పడుకోన్ తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో ఓ వీడియోను షేర్ చేసింది. అందులో తనకు ఎంతో ఇష్టమైన రెండు నగరాలు బెంగళూరు, ముంబయితో ఉన్న అనుబంధం గురించి మాట్లాడింది. బెంగళూరుకు ఎప్పుడు వచ్చినా తన సొంత ఇంటిలా ఫీలవుతానని చెప్పింది. 'నా జీవితంలో ఎక్కువ భాగం బెంగళూరులోనే గడిచింది. చదువంతా అక్కడే సాగింది. స్కూల్, కాలేజీ తాలూకు ఎన్నో జ్ఞాపకాలు ఈ నగరంతో ముడిపడి ఉన్నాయి. ఇక ముంబయి గురించి చెప్పాలంటే..వృత్తిపరంగా నాకు జీవితాన్నిచ్చింది. ముంబయి తాలూకు వైబ్స్ వేరుగా ఉంటాయి. ఈ రెండు నగరాలు నా వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దడంలో, విజయాల్లో కీలక భూమిక పోషించాయి. అందుకే ఏది ఇష్టమో కచ్చితంగా చెప్పలేను' అని దీపికా పడుకోన్ పేర్కొంది. ప్రస్తుతం ఈ వీడియో సోషల్‌మీడియాలో వైరల్‌గా మారింది.



## గొప్ప యుద్ధం ప్రారంభం కానుంది!

తమిళ అగ్రహీరో ధనుష్ వరుస సినిమాలతో బిజీగా ఉన్నారు. తమిళ, తెలుగుతో పాటు హిందీలో కూడా భారీ ప్రాజెక్ట్స్ ఆయన చేతిలో ఉన్నాయి. గురువారం ఆయన 56వ చిత్రం తాలూకు ప్రకటన వెలువడింది. మారి సెల్వరాజ్ దర్శకత్వంలో ఈ సినిమా తెరకెక్కనుంది. గతంలో ధనుష్–మారి సెల్వరాజ్ కాంబినేషన్‌లో 'కర్ణన్' అనే బ్లాక్‌బస్టర్ సినిమా రావడంతో తాజా ప్రాజెక్ట్ అభిమానుల్లో ఆసక్తినిరేకెత్తిస్తున్నది. ఈ సినిమా అనౌన్స్‌మెంట్ సందర్భంగా గురువారం ఇంట్రెస్టింగ్ పోస్టర్‌ను విడుదల చేశారు.



## జూన్‌లో రానున్న 'కన్నప్ప'

మంచు విష్ణు టైటిల్ రోల్‌లో నటిస్తున్న చిత్రం 'కన్నప్ప'. ముఖేష్ కుమార్ సింగ్ దర్శకుడు. ఈ సినిమాలో మోహన్‌లాల్, మోహన్‌బాబు, అక్షయ్‌కుమార్, ప్రభాస్, కాజల్ అగర్వాల్ వంటి అగ్ర తారలు భాగమవుతున్నారు. ఈ చిత్రాన్ని జూన్ 27న విడుదల చేయబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలకు మంచి స్పందన లభిస్తున్నదని, ముఖ్యంగా పాటలు చక్కటి ప్రజాదరణ పొందాయని మేకర్స్ తెలిపారు. ఈ సినిమాలో అక్షయ్‌కుమార్, కాజల్ అగర్వాల్ శివపార్వతులుగా కనిపించనున్నారు. ప్రభాస్ రుద్రుడి పాత్రను పోషిస్తున్నారు. భారీ స్థాయిలో ఈ సినిమాను విడుదల చేయబోతున్నామని మంచు విష్ణు తెలిపారు. అవా ఎంటర్‌టైన్‌మెంట్స్, 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ పతాకాలపై మోహన్‌బాబు ఈ చిత్రాన్ని నిర్మించారు.



# 2024-25 ఆస్తి పన్ను వసూళ్లలో జిహెచ్ఎంసిలో చందానగర్ సర్కిల్ కు నాలుగవ స్థానం..



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

శుక్ర వారం రోజు బంజారాహిల్స్‌లోని బంజారా భవన్‌లో గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ లో 2024-25 ఆస్తి పన్ను వసూలు రికార్డు స్థాయిలో వసూలైన సందర్భంగా జిహెచ్ఎంసి రెవెన్యూ విభాగానికి 30 సర్కిళ్లకు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. దీనిలో భాగంగా చందానగర్ సర్కిల్-21 నాలుగవ స్థానం వచ్చినందున చందానగర్ సర్కిల్ రెవెన్యూ విభాగనికి సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఉప కమీషనర్ పి. మోహన్ రెడ్డి మాట్లాడుతూ... 2024-25 ఆర్థిక సంవత్సరంలో రూ. 109.54 కోట్ల ఆస్తి పన్ను వసూలైనట్లు తెలిపారు. అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్లు, టాక్స్ ఇన్స్పెక్టర్లు, బిల్ కలెక్టర్లు మొత్తం బృందం సమిష్టి కృషి వల్ల ఈ ఘనత సాధించగలిగామని తెలిపారు. చందానగర్ రెవిన్యూ విభాగాన్ని ప్రత్యేకంగా అభినందిస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమం లొ సర్కిల్ రెవెన్యూ విభాగం ఏఎంసీలు, టాక్స్ ఇన్స్పెక్టర్లు, బిల్ కలెక్టర్లు పాల్గొన్నారు.ఎర్లీ బర్డ్ స్కీం ద్వారా ఆస్తి పన్ను ఏప్రిల్ 30వ తేదీ లోగా చెల్లిస్తే 5 శాతం రాయితీ పొందే అవకాశం ఉందని, ఏప్రిల్ 1వ తేదీ నుంచి 30వ తేదీ వరకు ఎర్లీ బర్డ్ స్కీం అందుబాటులో ఉందని, కేవలం 2025-26 ఆర్థిక సంవత్సర ఆస్తి పన్నుకు మాత్రమే ఎర్లీ బర్డ్ స్కీం వర్తిస్తుందని, గత ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బకాయిలపై ఎర్లీ బర్డ్ స్కీం వర్తించదని ఉప కమీషనర్ తెలిపారు.శనివారం, ఆదివారం, సోమవారం మరియు ఏప్రిల్ నెలలోని అన్ని సెలవు రోజులలో బిల్ కలెక్టర్ అందుబాటులో ఉంటారని, సర్కిల్ ఆఫీస్ సిటిజన్ సర్వీస్ సెంటర్ కూడా అందుబాటులో ఉంటుందని, ఫోన్ పే, గూగుల్ పే, క్రెడిట్ కార్డ్, మీ సేవా సెంటర్ల లొ ఆస్థి పన్ను చెలించుకోవచ్చుని, ఈ యొక్క అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా చందానగర్ సర్కిల్ ప్రజలకు ఉప కమిషనర్ మోహన్ రెడ్డి కోరడమైనది.

# పూలేకు ఘన నివాళులు





## ఎమ్మెల్యే బిఎల్ఆర్, ఎమ్మెల్సీ శంకర్ నాయక్

**మిర్యాలగూడ, ఏప్రిల్ 11 అక్షిత ప్రతినిధి :**

మహాత్మా జ్యోతి రావు పూలే198వ జయంతి సందర్భంగా శుక్రవారం మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్, ఎమ్మెల్సి కేతావత్ శంకర్ నాయక్ కాంగ్రెస్ నాయకులతో కలసి పట్టణంలోని జ్యోతి రావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూప్రసిద్ధ భారతీయ సామాజిక కార్యకర్త, ఆలోచనాపరుడు, కుల వ్యతిరేక సంఘ సంస్కర్త, రచయిత పూలే అంటరానితనం నిర్మూలన కోసం పనిచేశారన్నారు.మహిళలు, అణగారిన కులాల ప్రజలలో విద్యావ్యాప్తికి తన కృషిని కొనసాగించారన్నారు. పూలే తన భార్య సావిత్రిభాయి పూలేతో కలిసి 1848లో పూణెలో బాలికల కోసం మొదటి పాఠశాలను ప్రారంభించారన్నారు. పూలే అనుచరులు, అట్టడుగు కులాల ప్రజలకు సమాన హక్కులను సాధించడానికి సత్యశోధక్ సమాజ్‌ను స్థాపించారన్నారు. దేశంలో సాంఘిక సంస్కరణ ఉద్యమంలో పూలే ముఖ్యమైన వ్యక్తిగా పరిగణించబడ్డారన్నారు.పూలే కలలు కన్న సమాజం నిర్మాణం కోసం కాంగ్రెస్ పార్టీ నాయకులు రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తూ రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాలకు సమాన హక్కులు కల్పించేందుకు కుల గణన నిర్వహించారన్నారు. బిసిలకు 42 శాతం రిజర్వేషన్ పెంచి వారి అభ్యున్నతిని పెంచేందుకు కృషి చేశారన్నారు. జ్యోతిరావు పూలే వారి సతీమణి సావిత్రి బాయ్ పూలే మహిళా అభ్యున్నతి కోసం వారికి విద్యను అందించారు. అదే విధంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో మహిళల అభ్యున్నతికి పెద్ద పీట వేస్తుందని అన్నారు.పూలే ఆశయ సాధనలో ప్రతిఒక్కరూ భాగస్వామ్యులు కావాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# కార్తికేయకు నారాయణ్ అమిత్ ప్రశంస

## చెస్ ఫాస్టెస్ట్ చెక్ మ్యాట్ లో వరల్డ్ రికార్డ్ సాధించడం అభినందనీయం

## నోబుల్ వరల్డ్ రికార్డ్ సర్టిఫికెట్ కార్తికేయకు అందజేసిన సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్

**మిర్యాలగూడ, ఏప్రిల్ 11 అక్షిత ప్రతినిధి :**






చెస్ ఫాస్టెస్ట్ చెక్ మ్యాట్ నోబుల్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ చదరంగంలో చిన్నవయసులో గుండా కార్తికేయ సాధించడం అభినందనీయమని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ మాలెంపాటి అన్నారు. శుక్రవారం మిర్యాలగూడ పట్టణంలోని డైమండ్ చెస్ అకాడమీ కార్యాలయంలో మాస్టర్ కార్తికేయకు నోబుల్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ సర్టిఫికెట్ ను సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ అందజేశారు. ఆంధ్ర ప్రదేశ్ సిఎం నారా చంద్రబాబు నాయుడు మనవడు నారా దేవాన్ష్ రికార్డు11:59 నిమిషాలను బ్రేక్ చేస్తూ కేవలం 9 నిమిషాల 41 సెకండ్లలో నల్గొండ జిల్లా మిర్యాలగూడ చెందిన కార్తికేయ సరికొత్త ప్రపంచ రికార్డు చెస్ లో నెలకొల్పడం రాష్ట్రానికి గర్వకారమన్నారు. ఈ సందర్భంగా డైమండ్ చెస్ అకాడమీ కోచ్ అంతర్జాతీయ చెస్ క్రీడాకారిణి మాశెట్టి దివ్యశ్రీ, కార్తికేయ, తల్లిదండ్రులు మహా టీవీ రిపోర్టర్ మహేష్ చంద్రకళకు శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో దామరచర్ల తహసిల్దార్ జవహర్, డైమండ్ నేత్ర నిధి వ్యవస్థాపకులు లయన్ డైమండ్ మాశెట్టి శ్రీనివాస్,మాశెట్టి గీతాడైమండ్, సీనియర్ జర్నలిస్టులు ఖాజ హామీదుద్దీన్, ఎండి.అస్లాం, ప్రభ జి.వెంకన్న, కలిమెల నాగయ్య, నాజీమ్, రాంప్రసాద్, మంద సైదులు, నరేందర్రెడ్డి, అశోక్, రమేష్, వెంకట్, మహేష్, జయరాజ్, మనోజ్, నాగేందర్, నక్క శ్రీనివాస్ పాల్గొన్నారు.

# చెస్‌తో మేధస్సుకు పదును






## డైమండ్ చెస్ సమ్మర్ క్యాంప్‌ను ప్రారంభించిన సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్

## ఇంటర్నేషనల్ క్రీడాకారిణి మాశెట్టి దివ్యశ్రీ నేతృత్వంలో చెస్ అకాడమీ

**మిర్యాలగూడ ఏప్రిల్ 11 అక్షిత ప్రతినిధి :**



చదరంగం క్రీడతో మేధస్సు పెరుగుతుందని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం.నారాయణ్ అమిత్ అన్నారు. శుక్రవారం మిర్యాలగూడ పట్టణం రెడ్డికాలనీలో ఇంటర్నేషనల్ చెస్ క్రీడాకారిణి మాశెట్టి దివ్యశ్రీ నేతృత్వంలో నడుస్తున్న డైమండ్ చెస్ అకాడమీ ఆధ్వర్యంలో చెస్ సమ్మర్ క్యాంపును సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదరంగం మెదడుకు మేతన్నారు. వేసవి సెలవులలో చిన్నారులు, విద్యార్థులకు చెస్ క్రీడలు ఎంతోగానో మానసిక, శారీరక వికాసానికి దోహద పడుతుందన్నారు. ఈ సందర్భంగా ఇంటర్నేషనల్ చెస్ క్రీడాకారిణి మాశెట్టి దివ్యశ్రీ మాట్లాడుతూ డైమండ్ చెస్ అకాడమీ ద్వారా గ్రామీణ చెస్ క్రీడాకారులను జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో తీర్చిదిద్దడమే తన లక్ష్యమన్నారు. తన వద్ద శిక్షణ పొందిన చాలామంది క్రీడాకారులు రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభను కనబరిచి పతకాలు మెమొంటోలు అవార్డులు పొందారన్నారు. సమ్మర్ క్యాంప్, ఆన్ లైన్ ద్వారా చెస్ శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నామన్నారు. ఆసక్తి ఉన్న ఉత్సాహవంతులైన చెస్ క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని దివ్యశ్రీ కోరారు. కార్యక్రమంలోదామరచర్ల తహసిల్దార్ జవహర్, లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ మాజీ సెక్రటరీ, డైమండ్ నేత్రనిధి వ్యవస్థాపకులు లయన్ మాశెట్టి శ్రీనివాస్ డైమండ్, మాశెట్టి గీత జర్నలిస్టులు పాల్గొన్నారు.

# రాజీవ్ యువ వికాసం దరఖాస్తు గడువును పొడిగించాలి

## తాజా మాజీ జెడ్పిటిసి సైదులు

**అక్షిత న్యూస్, మాడ్గులపల్లి:**



తెలంగాణలో బడుగు బలహీన, మైనార్టీ వర్గాల నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు అందించే దిశగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ యువవికాసం పథకానికి దరఖాస్తులు చేసుకునేందుకు ప్రభుత్వం గడువు పెంచాలని మాడ్గులపల్లి తాజా మాజీ జెడ్పిటిసి పుల్లెంల సైదులు కోరారు. శుక్రవారం మండల కేంద్రంలో అయన మాట్లాడుతూ రాజీవ్ యువ వికాసం పథకం దరఖాస్తు ఈ నెల 14 చివరి తేదీ గా ప్రకటించడంతో కొందరు నిరుద్యోగ యువతి, యువకులు మాత్రమే దరఖాస్తు చేసుకున్నారన్నారు. రాజీవ్,యువవికాసంపథకానికి దరఖాస్తు చేసుకునేందుకు నిరుద్యోగులే కాకుండా గ్రామాలలో చిరు వ్యాపారులు ఆసక్తిచూపుతున్నారన్నారు.ఈనెల 12'13,14, శనివారం నుంచిసోమవారం వరకు వరసగా ప్రభుత్వ సెలవులు ఉండటం శుక్రవారం సైట్ ఓపెన్ కాకపోవడంతో దరఖాస్తు చేసుకోలేక నిరుద్యోగులు నిరాశకు గురవుతున్నారన్నారు.దరఖాస్తు గడువుఈనెల 14 కావడంతో అనేక మంది నిరుద్యోగులు కులం, ఆదాయం ధ్రువీకరణ,తోపాటు దర్శకస్తులు చేసుకునేందుకు తహశీల్దార్,కార్యాలయం, మీసేవ, ఆన్ లైన్ సెంటర్ల చుట్టూ,తిరుగి మీసేవ కేంద్రాల వద్దబారులుతీరుతున్నారన్నారు. ప్రభుత్వం,అధికారులు నిరుద్యోగుల ఆవేదనను అర్థం చేసుకొని రాజీవ్ వికాసం పథకం గడువును ఈనెల చివరి తేదీ వరకు పొడిగించి మరింతమంది దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# పేదల జెండా..ఎర్రజెండానే

## సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు డబ్బికార్

**మిర్యాలగూడ, ఏప్రిల్ 11 అక్షిత ప్రతినిధి :**

పేదల కోసం పనిచేసేది ఎర్రజెండా పార్టీ మాత్రమేనని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ అన్నారు. శుక్రవారం పట్టణం ప్రకాష్ నగర్ భిక్షానాయక్ స్తూపం వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల కోసం వారి సంక్షేమం కోసం పాలకులపై రాజీలేని పోరాటాలు చేస్తున్నది ఎర్రజెండా మాత్రమేనన్నారు, పేదలు ఎర్రజెండాకు అండగా నిలవాలన్నారు. బిక్ష నాయక్ రిక్షా కార్మికుడిగా ఉండి రిక్షా కార్మికుల సమస్యల పరిష్కారం కోసం అనేక ఉద్యమాలు చేశారని పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారని గుర్తు చేశారు ఆయన చనిపోయి 46 సంవత్సరాలవుతున్న ప్రకాష్ నగర్, బాపూజీ నగర్ ప్రజలు, కార్మికులు నేటికీ గుర్తుంచుకొని వర్ధంతిని నిర్వహించడం ఆయన చేసిన ఉద్యమానికి స్ఫూర్తిదాయకమన్నారు. అన్ని వర్గాల ప్రజల సమస్యల పరిష్కారం కోసం భవిష్యత్తులో బలమైన ఉద్యమాలు చేస్తామని ప్రజలు అండగా నిలవాలన్నారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు సీనియర్ నాయకులు నూకల జగదీశ్ చంద్ర సిపిఎం వన్, టూ టౌన్ కార్యదర్శిలు డాక్టర్ మల్లు గౌతంరెడ్డి భవాండ్ల పాండు మండల కార్యదర్శి రవినాయక్ నాయకులు దేశిరంనాయక్, తిరుపతి రామ్మూర్తి,రాంచంద్రు,జగన్ నాయక్, గోవర్దనా, సాంబ నాయక్, నిరంజన్, రాము, పులమ్మా, లక్మినారాయణ, ఉన్నం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.




Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, and Printed at Spoorthi Publications, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana, and Published at H.No.7-1059/1,Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana. Editor : Mathangi Guruvaiah, Email : akshithadaily@gmail.com, Cell: 9000556444 RNI NO.APTEL/2011/37073

## పాములపాడు అంగన్వాడీలో పోషణపక్ష వారోత్సవం



వార్త 8లో




www.aakshitha.com

People's voice

# అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY

## తెలంగాణ దిక్సూచి

శనివారం, 12 ఏప్రిల్ 2025 | పేజీలు : 8


# పూలే కృషి అపూర్వం

- మహిళా సాధికారతకు విశిష్ట కృషి
- కలెక్టర్ ఇలా త్రిపాఠి

విద్య, మహిళల బలోపేతానికి మహాత్మా జ్యోతిబాపూలే చేసిన కృషి అపూర్వమని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు॰ మహాత్మా జ్యోతిబాపూలే 199 వ జయంతిని పురస్కరి ంచుకొని జిల్లా బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం నల్గొండ జిల్లా కేంద్రంలోని క్లాక్ టవర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన మహాత్మ జ్యోతిబాపూలే జయంతి కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు.



వార్త 2లో



## మహనీయుల ఆదర్శాలను పాటించాలి

వార్త 8లో



## రైతు పండించిన ప్రతి గింజ ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది

వార్త 8లో

## జాతీయ పోలీస్ క్రీడల్లో వరంగల్ కమిషనరేట్ పోలీసులు

**వరంగల్, అక్షిత బ్యూరో:**

శుక్రవారం నుండి కేరళ రాష్ట్రం కొచ్చి లో ప్రారంభమైన ఆల్ ఇండియా పోలీస్ బ్యాట్మెంటన్,టెన్నిస్ పోటీల్లో వరంగల్ పోలీస్ కమిషనరేట్ చెందిన ఏసీపీలు జితేందర్ రెడ్డి, మధుసూదన్, ఎస్. ఐ సురేష్ కుమార్, హెడ్ కానిస్టేబుల్ గీత తో పాటు కానిస్టేబుల్ వేణు, తులసి తెలంగాణ పోలీస్ జట్టు తరుపున బ్యాడ్మింటన్ క్రీడలో పోటీ పడనున్నారు.




# డివైఎఫ్ఐ యువ చైతన్య సైకిల్ యాత్ర

**పోస్టర్ ఆవిష్కరించిన రామన్నపేట సి.ఐ వెంకటేశ్వర్లు**




వార్త 2లో



## బహుజనుల ఆరాధ్య దైవం జ్యోతిబాపూలే

వార్త 8లో

# పూలే కృషి అపూర్వం

## మహిళా సాధికారతకు విశిష్ట కృషి

## కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్గొండ అక్షిత ప్రతినిధి :**

విద్య, మహిళల బలోపేతానికి మహాత్మా జ్యోతిబాపూలే చేసిన కృషి అపూర్వమని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు ॥ మహాత్మా జ్యోతిబాపూలే 199 వ జయంతిని పురస్కరించుకొని జిల్లా బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం నల్గొండ జిల్లా కేంద్రంలోని క్లాక్ టవర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన మహాత్మ జ్యోతిబాపూలే జయంతి కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జ్యోతిబాపూలే విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జ్యోతిబాపూలే సాధించిన ఘనత దేశానికి మార్గదర్శకమైందని , చదువు కోసం, మహిళల సాధికారత కోసం ఆయన చేసిన కృషి అపూర్వమని అన్నారు. సామాజిక ఉద్యమ కారునిగా, కుల వివక్షతకు వ్యతిరేకంగా,అన్ని వర్గాల సమానత్వానికి కృషి చేసిన మహాత్మ జ్యోతిబాపూలే సేవలు నేటి సమాజం ఆచరిస్తున్నదని అన్నారు. జ్యోతిబాపూలే చేసిన సేవలను నేటి విద్యార్థులకు, చిన్న పిల్లలకు అధికారులు, సామాజికవేత్తలు అవగాహన కల్పించేందుకు కృషి చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కుల, మత, వర్గ భేదాలు లేకుండా అందరూ కలిసి చదువుకునేలా ఒక్కొటి 200 కోట్ల రూపాయలతో "యంగ్ ఇండియా రెసిడెన్షియల్ పాఠశాలలను" రాష్ట్రవ్యాప్తంగా స్థాపిస్తున్నదని, ఇందులో భాగంగానే నల్గొండ జిల్లాలో 6 పాఠశాలలు మంజూరయ్యాయని, ఇందులో ఎస్సీ, ఎస్టీ ,బీసీ, మైనార్టీ అన్ని వర్గాల పిల్లలు ఉంటారన్నారు. మూడో విడత దేవరకొండకు కుడా యంగ్ ఇండియా రెసిడెన్షియల్ పాఠశాల మంజూరయ్యిందని తెలిపారు. కష్టపడి చదవటం తప్పా, చదువుకు దగ్గరి దారులు లేవని, ఆందువల్ల విద్యార్థులు బాగా చదవాలని, ప్రతి ఒక్కరు జ్యోతిబాపూలేని ఆదర్శంగా తీసుకొని బాగుపడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమానికి హాజరైన శాసనమండలి సభ్యులు నెల్లికంటి సత్యం మాట్లాడుతూ దేశంలో కుల వ్యవస్థకు వ్యతిరేకంగా, అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహానుభావుడు మహాత్మా జ్యోతిబాపూలే అని కొనియాడారు. సమానత్వం లేని కాలంలో "సత్యశోధక సమాజాన్ని" ఏర్పాటు చేసి సమానత్వానికి కృషి చేశారన్నారు. కుల వివక్షతకు వ్యతిరేకంగా పోరాడడమే కాకుండా, సంఘసంస్కర్తగా సేవలందించారని తెలిపారు. స్వాతంత్రం సాధించి 79 సంవత్సరాలైనప్పటికీ ఇంకా సమాజంలో కుల వివక్షత, రెండు గ్లాసుల విధానం అక్కడక్కడ అంటరానితనం ఉందని, వీటిని రూపుమాపేందుకు, మహాత్మ జ్యోతిబాపూలే ఆశయసాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ మాట్లాడుతూ అంటరానితనం నిర్మూలన,కుల వివక్షత, మహిళ విద్యకు కృషి చేసిన జ్యోతిబాపూలే మహనీయుడని అన్నారు. వారి త్యాగాల ఫలితంగానే సమాజంలో నేడు మార్పులు వచ్చాయని, ఆనాటి పరిస్థితులు, నేటి పరిస్థితులు వేరైనప్పటికీ, మహాత్మ జ్యోతిబాపూలే ఆశయాలను ముందుకు తీసుకు వెళ్లే విషయంపై ప్రతి ఒక్కరు ఆలోచించాల్సిన అవసరం ఉందని చెప్పారు. అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్ మాట్లాడుతూ మహాత్మ జ్యోతిబాపూలే విద్య ప్రాముఖ్యతను విస్తరింప చేశారని, ప్రత్యేకించి మహిళల విద్యకు కృషి చేశారని, వర్ణ వ్యవస్థ నిర్మూలనకు,అణగారిన కులాలను పైకి తీసుకువచ్చేందుకు తన జీవితాన్ని త్యాగం చేశారన్నారు. విశ్రాంత ఐఏఎస్ అధికారి చోల్లేటి ప్రభాకర్ , సంఘాల నాయకులు లక్ష్మీనారాయణ, చక్రధర్ తదితరులు మాట్లాడారు. అడిషనల్ ఎస్పీ రమేష్, జెడ్పి సీఈవో ప్రేమ్ కరన్ రెడ్డి, గృహ నిర్మాణ శాఖ పీడి రాజ్ కుమార్, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి ,నల్గొండ ఆర్డిఓ వై. అశోక్ రెడ్డి ,డిఎస్పి శివరామిరెడ్డి, సహాయ బీసీ సంక్షేమ అధికారి సంజీవ, ఇతర అధికారులు, వివిధ సంఘాల నాయకులు కార్యక్రమానికి హాజరై మహాత్మ జ్యోతిబాపూలేకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కాగా సమాచార పౌరసంబంధాల శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ సాంస్కృతి సారథి కళాకారులు మహాత్మ జ్యోతిబాపూలే గొప్పతనాన్ని తమ సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా ఆహుతులకు తెలియజేశారు .





# డివైఎఫ్ఐ యువ చైతన్య సైకిల్ యాత్ర

## పోస్టర్ ఆవిష్కరించిన రామన్నపేట సి.ఐ వెంకటేశ్వర్లు

**రామన్నపేట అక్షిత ప్రతినిధి**

ఏప్రిల్14 నుంచి 20 వరకు 6 రోజులపాటు 16మండలాలు,55 గ్రామాలు 250 కిలోమీటర్లు డ్రగ్స్,గంజాయి,ఆన్లైన్ బెట్టింగ్ లపై యువతను చైతన్య పరిచేందుకు డివైఎఫ్ఐ యాదాద్రి భువనగిరి జిల్లా కమిటి ఆధ్వర్యంలో నిర్వహించే యువ చైతన్య సైకిల్ యాత్ర పోస్టర్ ను రామన్నపేట సి.ఐ వెంకటేశ్వర్లు,ప్రభుత్వ హాస్పిటల్ డాక్టర్ వీరన్న,ఎక్సైజ్ ఎస్సై శోభారాణి గార్ల చేతుల మీదుగా ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. దేశంలో డ్రగ్స్ ప్రధాన సమస్యగా మారిందని మాదకద్రవ్యాలు మారుమూల గ్రామాల్లోకి,పాఠశాలల వరకు చేరడం ఆందోళనకరమైన విషయమని అన్నారు. గ్రామాల్లో యువత డ్రగ్స్ గంజాయి,ఆన్లైన్ బెట్టింగ్ లకు అలవాటు పడి నిండు జీవితాలను బలి చేసుకుంటున్నారని యువతలో చైతన్యం తీసుకురావడానికి సైకిల్ యాత్ర దోహదం చేస్తుందని, ఇలాంటి కార్యక్రమాలు చేయడం అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ రాష్ట్ర కమిటి సభ్యులు మాజీ వైస్ ఎంపిపి నాగటి ఉపేందర్,జిల్లా సహాయ కార్యదర్శి మెట్టు శ్రవణ్,మండల అధ్యక్షులు శానగౌండ రామచంద్రం,మాజీ రాష్ట్ర కమిటీ సభ్యులు నీల ఐలయ్య, మాజీ జిల్లా నాయకులు మునుకుంట్ల లెనిన్, డివైఎఫ్ఐ మండల నాయకులు ఆకిటి శీను, మేడి ముకుంద, గుణగంటి మల్లేష్, కూనూరు నరేష్, శేఖర్ పాల్గొన్నారు.

# నేటి నుండి కోటిలింగాల హనుమాన్ ఆలయంలో నవగ్రహ ప్రతిష్ట మహొూత్సవ వేడుకలు

**చేర్యాల, అక్షిత ప్రతినిధి:**

సిద్దిపేట జిల్లా చేర్యాల మండలం ముత్యాల గ్రామంలోని కోటిలింగాల హనుమాన్ దేవాలయం నందు, శ్రీ భవాని రామలింగేశ్వర నవగ్రహ ప్రతిష్ట మహొూత్సవ వేడుకలు ఈరోజు 12వ తేదీ శనివారం నుండి14వ తేదీ సోమవారం వరకు మూడు రోజుల కార్యక్రమాలు జరుగును. ఆలయం నందు జరిగే కార్యక్రమాలు ముఖ్యంగా మొదటి శనివారం రోజు గణపతి పూజ, రక్షాబంధనం, అఖండ దీపా స్థాపన, అగ్ని ప్రతిష్ట తదితర కార్యక్రమాలు మొదలుకొని, 13 తేదీ ఆదివారం రోజు స్థాపిత దేవత పూజ, దేవతలకు మూల మంత్ర హొూమం, దాన్య దివాసం తదితర కార్యక్రమాలు ఉంటాయి, చివరి రోజు 14న సోమవారం రోజున యంత్ర ప్రతిష్ట, మూల ప్రతిష్ట అనంతరం శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణోత్సవం జరుగును. అనంతరం అన్నప్రసాద విస్తరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. ఈ ఆలయంలో జరిగే కార్యక్రమాలకు ముత్యాల గ్రామ పెద్దలు, మహిళ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులను పొందాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు.



# జూన్ లో నర్మేట ఆయిల్ ఫామ్ లో ఆయిల్ తయారి...

నంగునూర్, అక్షిత ప్రతినిధి:



సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం లోని నర్మెట్ట గ్రామంలో 65 ఎకరాల్లో 300 కోట్లతో నిర్మిస్తున్న ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ పనుల పురోగతిని, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, బీసీ సంక్షేమ రవాణా శాఖ మంత్రి పొన్న ప్రభాకర్, ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి సందర్శించి పనుల పురోగతిపై ఆయిల్ ఫెడ్ అధికారులకు జూన్ నెల చివరి వరకు పూర్తిస్థాయిలో ఫ్యాక్టరీ పనులు కంప్లీట్ కావాలని అధికార యంత్రాంగం అంతా సమన్వయం చేసుకొని పని చేయాలని సూచించారు. అనంతరం ఫ్యాక్టరీలోనే విలేకరుల సమావేశం లో మంత్రులు మాట్లాడుతూ రాష్ట్రంలోనే సిద్దిపేట జిల్లాలోని నర్మెట ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ మాడల్ గా ఉండాలని, ఫ్యాక్టరీలో అధునాతనమైన టెక్నాలజీతో కూడిన మిషనరీ ని ఏర్పాటు చేయడం జరుగుతుందని, అన్నారు. జిల్లా కలెక్టర్, ఆయిల్ ఫెడ్ అధికారులు జిల్లా యంత్రాంగం, ప్రతి ఒక్కరు ఆయిల్ ఫామ్ సాగుపై రైతులకు అవగాహన కల్పించలని అన్నారు. ఆయిల్ ఫామ్ సాగుతోరైతులకు దొంగల భయం, చీడపురుగులు, కోతుల బెడద, వడగళ్ల వాన, ఇలాంటి ఇబ్బందులు ఉండవు. కావున రైతులందరూ కూడా ఆయిల్ ఫామ్స్ సాగు వైపు వెళ్లాలని, దేశంలో పామాయిల్ కొరత పెద్ద ఎత్తున ఉందని , కావున పంటకు మంచి మద్దతు ధర ఉంటుందని అన్నారు. జిల్లాలో ఇప్పటివరకు 3500 మంది రైతులు ఆయిల్ ఫామ్ సాగు చేశారని చాలామంది రైతులు ముందుకు రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మను చౌదరి, అడిషనల్ కలెక్టర్లు గరీమ అగర్వాల్, అబ్దుల్ హమీద్, కాంగ్రెస్ నాయకులు సిద్దిపేట నియోజకవర్గం ఇంచార్జ్ పూజల హరికృష్ణ, దేవులపల్లి యాదగిరి, కేడం లింగమూర్తి, జిల్లా వ్యవసాయ శాఖ, హార్టికల్చర్ అధికారులు, పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# కవి బుక్కా సత్యనారాయణ కు ఘన సన్మానం

## -ఘనంగా పూలే జయంతి వేడుకలు

ఖమ్మం /అక్షిత బ్యూరో :



మహాత్మా జ్యోతిబాపూలే జయంతి సందర్భంగా గెస్ట్ హౌస్ దగ్గర జ్యోతిబాపూలే విగ్రహానికి పూల మాలలు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నంది పురస్కారం అనుకున్న ప్రముఖ కవి బుక్క సత్యనారాయణ ను బీసీ సంఘం నేతలు పలువురు శాలవతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మహాత్మ జ్యోతిబాపూలే ఐడియాలజీ సొసైటీ వేల్లూరి విజయ్ కుమార్ వ్యవస్థాపక అధ్యక్షులు కత్తి నెహ్రూ వల్లపు సోమరాజు కన్వీనర్ మల్లెల లక్ష్మీపతి కర్నే రామారావు గన్నోజు గోవిందమ్మ దామల్ల జయ మామిడాల ఝాన్సీ ఆకారపు కృష్ణవేణి ఎండి బజార్ సాహెబ్ బత్తుల గోపాల్ ముఖ్యఅతిథిగా విచ్చేసిన జూలూరి గౌరీ శంకర్ చేతుల మీదుగా కవి బుక్కా ను ఘనంగా సత్కరించారు.

# సర్కారు బడి పిలుస్తోంది..... రా .. కదలిరా...

## మండల విద్యాధికారి సలీం షరీఫ్

కోదాడ అక్షిత ప్రతినిధి




శుక్రవారం నాడు కోదాడ పట్టణంలో పీఎం శ్రీ జడ్పీ బాయ్స్ హై స్కూల్ బడిబాట కార్యక్రమాన్ని పట్టణంలోని ముస్లిం బజార్లో ఈరోజు నిర్వహించినారు. కోదాడ మండల విద్యాధికారి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎండి.సలీం షరీఫ్ ప్రభుత్వ బడిలో కల్పిస్తున్న సౌకర్యాలు ఉచిత పుస్తకాలు, ఉచితంగా నోట్ బుక్స్, రెండు జతల దుస్తులు, మధ్యాహ్నం పూట భోజనం, ఉదయం పూట పలహారం రాగి జావ గురించి ఇంటింటికి తిరుగుతూ విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించారు. ముస్లిం బజార్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులను కలిసి 5వ తరగతి పూర్తి చేసిన విద్యార్థులను తమ హైస్కూల్లో చేర్పించాలని కోరారు. తమ పాఠశాలలో సైన్స్ ల్యాబ్, లైబ్రరీ విశాలమైనతరగతి గదులు, క్రీడామైదానం, స్వచ్ఛమైన తాగునీరు సౌకర్యం, అర్హత అనుభవం అంకితభావం గల ఉపాధ్యాయుల చేత డిజిటల్, ఏఐ కృత్రిమ మేధా సంపత్తి అనుసంధానంతో బోధన జరుగుతున్నదని, తెలుగు, ఇంగ్లీష్ మీడియం లో ప్రవేశాలు జరుగుతున్నాయని తెలియజేసినారు. ప్రతి విద్యార్థి పట్ల వ్యక్తిగత శ్రద్ధ తీసుకుంటున్నట్లు తెలిపారు. సర్కారు బడి పిలుస్తోంది.. రా... కదలిరా.. పాఠశాలలో ఉన్న సౌకర్యాలు కల్పిస్తున్న మౌలిక వసతులు గురించి తెలియజేస్తూ ఫ్లెక్సీ, కరపత్రం తో ఉపాధ్యాయులు 2025 -26 విద్యా సంవత్సరం బడిలో పిల్లలను చేర్పించడం గురించి ముందస్తుగానే ప్రచారం మొదలుపెట్టి అడ్మిషన్లు పెంచడంపై దృష్టి పెట్టినారు. బడిబాట కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు డి. మార్కండేయ, ముస్లిం బజార్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జ్యోతిర్మయి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పూలే కి నివాళులర్పించిన బీసీ నేత మోడేపల్లి కృష్ణమాచారి



ఖమ్మం /అక్షిత బ్యూరో :

మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ఖమ్మం శ్రీ శ్రీ సర్కిల్లో ఏర్పాటు చేసిన ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ జిల్లా బీసీ సంక్షేమ అధికారిణి వారితో పాటు జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోడేపల్లి కృష్ణమాచారి ఖమ్మం టౌన్ అధ్యక్షుడు గద్దె వెంకటరామయ్య ఎస్ కె రసూల్ అధికారులు బీసీ సంక్షేమ సంఘం నాయకులు కుల సంఘాల నాయకులు తదితరులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

# ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి ఉత్సవం

శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..

శుక్రవారం రోజు ఉదయం మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి ఉత్సవాన్ని పురస్కరించుకొని, చందానగర్ లో గల డఫ్ అండ్ డమ్ (చెవిటి మూగ) స్కూల్ నందు మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి ఉత్సవాన్ని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్మా జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి, విద్యార్థినీ విద్యార్థులకు ఫ్రూట్స్ మరియు బిస్కెట్స్ అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ విచ్చేసి మాట్లాడుతూ ,భారత దేశ ఆధునిక యుగ వైతాళికుడు మరియు ప్రథమ సామాజికవేత్త మహాత్మాఫూలే అని కొనియాడారు. అంటరానితనం, కుల వ్యవస్థ నిర్మూలనతో పాటు,మహిళో ద్ధరణకు కృషిచేసిన గొప్ప సంఘసంస్కర్త మహాత్మా ఫూలే దంపతులు అని ఫూలే దంపతులు మహిళా విద్యకు మార్గదర్శకులు. 1848 లో పూణేలో మొదటి బాలిక పాఠశాలను ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. తరతరాలుగా అన్ని రకాలుగా అణచివేతకు వివక్షకు గురైన బడుగు బలహీన వర్గాలలో ఆత్మస్థైర్యము కలిగించి వారి హక్కులపై పోరాడి, సా ధికారిత కోసం కృషిచేసిన మహెూన్నతుడు ఫూలే అని అన్నారు. సాంఘిక సమానత్వం, సామాజిక న్యాయం కోసం ఆలోచించి, వారిలో చైతన్యం కలిగించారు. వితంతు వివాహాలను ప్రోత్సహించారు. అనేక అనాథ శరణాలయాలను ఏర్పాటు చేసి,ఎందరికో ఆశ్రయం కలిగించారు. వితంతువులైన గర్భిణీ స్త్రీలకు పురుడుబోసి, వారి జీవితాలలో వెలుగులు నింపిన మహా మనీషి అని పేర్కొన్నారు. తన జీవితాంతం బడుగు బలహీన వర్గాలకు మరియు స్త్రీల సర్వతోముఖాభివృద్ధికై కృషి చేసి వారి హృదయాలలో చిరస్థాయిగా నిలిచిపోయిన చిరంజీవులు ఫూలే దంపతులు అని కొనియాడారు. నేటి యువత వారి జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని బడుగు బలహీన వర్గాల (బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ) సర్వతో ముఖాభివృద్ధికి కృషి చేయటమే మనం వారికి అర్పించే నిజమైన నివాళి అని తెలిపారు .ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ శ్రీమతి మెర్సీ, అధ్యాపకురాలు శ్రీమతి శోభా, మరియు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు కౌండిన్యశ్రీ నందూరి వెంకటేశ్వరరాజు, పాలం శ్రీను, బాలరాజు, జనార్ధన్, జిల్ మల్లేష్, సుబ్బయ్య, చంద్రశేఖర్, విజయానంద్ తదితరులు పాల్గొన్నారు.



# ఖమ్మం లో టాటా వారి క్యారెట్ లేన్ డైమండ్ షోరూం ప్రారంభం






ఖమ్మం /అక్షిత బ్యూరో :

డైమండ్ జ్యువల్ ప్రియులకు టాటా వారి క్యారెట్ లేన్ డైమండ్ షోరూమ్ ను ఖమ్మం వైరా రోడ్డు జడ్పీ సెంటర్ నందు డా.బోడేపూడి శైలజ రిబ్బన్ కట్ చేసి ప్రారభించినారు.ఈ సందర్భంగా డా.శైలజ మాట్లాడుతూ ఈ క్యారెట్ లేన్ డైమండ్ జ్యువరీ తక్కువ బడ్జెట్ లో మగువలకు ఎంతో హుందాతనము ఇస్తున్నదని నేను యూఎస్ వెళ్ళినపుడు చాలామంది ఈ క్యారెట్ లేన్ డైమండ్ ను వాడుతున్నారని ఇది మన ఖమ్మం నకు విహారిక జ్యువల్స్ వారు మనకు అందుబాటులోకి తీసుకురావడం మన అదృష్టం అని మహిలభిమానులు అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.వివిసి గ్రూప్ సంస్థల ఎండి వివి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ఈ క్యారెట్ లేన్ ద్వారా అమ్మే ప్రతి ఉత్పత్తి అత్యున్నత నాణ్యత కలదని కస్టమర్ల పాత బంగారు మార్పిడి కూడా చేసుకొని క్యారెట్ లేన్ వారి సరికొత్త ఆభరణాలు పొందవచ్చు అని అన్నారు. కస్టమర్లు ఆన్లైన్ ద్వారా కూడ కొనవచ్చని చెప్పారు.ఇది టాటా వారి ప్రోడక్ట్ అని నాణ్యత లో రాజి పడకుండా డైమండ్స్ ఇవ్వడమే ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ క్యారెట్ లేన్ లో డైమండ జ్యువల్స్ 7000/- రూపాయల నుండి ప్రారంభమవుతుందిని స్టూడెంట్స్ కి వర్కింగ్ మహిళల కొరకు కపుల్స్ వెడ్డింగ్స్ రింగ్స్ కూడా అతీతక్కువ ధరకు లభ్యమవుతుంది అని అన్నారు.ఈ ఖమ్మం క్యారెట్ లేన్ లో ప్రారంభ ఆఫర్ లో ప్రతి 30000/- కొనుగోల్ దారు కస్టమర్ల కొరకు 0.05 మీ గ్రా బంగారు బహుమతి కలదని పేర్కొన్నారు. డే వైజ్ మరియు గిఫ్ట్ కొరకు ప్రత్యేక డైమండ్స్ కలవు అని తెలిపారు. కస్టమర్లు ఆన్లైన్లో సెలెక్ట్ చేసుకొని మా షోరూంకి వచ్చి తీసుకొనే వెసులుబాటు కలదని పేర్కొన్నారు. ఒకసారి మా క్యారెట్ లేన్ కి విచ్చేసి డైమండ్స్ ని చూడవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమములో వివిసి చెర్మన్ ద్రౌపతి పాల్గొన్నారు.

# ఖమ్మం మార్కెట్ లోకి బజాజ్ వారి గో గో ఎలక్ట్రిక్ పాసింజర్ ఆటో

ఖమ్మం /అక్షిత బ్యూరో :

పాసింజిర్ ఆటో రంగంలో దిగ్గజ సంస్థ అయిన బజాజ్ ఆటో వారు ఎలక్ట్రిక్ వాహన విభాగంలో బజాజ్ గోగో ని ఖమ్మం లో తమ అతి పెద్ద అధికృత డీలర్ వెంకట రమణ ఆటో మొబైల్స్ ద్వారా మార్కెట్లోకి విడుదల చేసారు. ఈ సందర్భముగా బజాజ్ కంపెనీ ప్రతినిధులు ఆర్ ఎం బాబ్జి మాట్లాడుతూ బజాజ్ అంటేనే ఒక నమ్మకం భరోసా అని అన్నారు.బజాజ్ అని ఇంతలా అందరిస్తున్న మా కస్టమర్ల కొరకు అతీతక్కువ మైంటెనెయన్స్ తో సుమారు 250 కీ మీ మైలేజ్ తో కొత్త బజాజ్ గోగో ని అందుబాటులోకి తీసుకువచ్చాము అని అన్నారు.బజాజ్ ఇక ముందు గోగో గా మారిపోతుంది అని అన్నారు.ఈ సందర్భంగా వివిసి గ్రూప్ సంస్థల అధినేత వివి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ఈ ఉమ్మడి ఖమ్మం జిల్లాలో బజాజ్ ఆటోని ఇంతలా అందరిస్తున్న మా కస్టమర్ లకు ప్రత్యేక ధన్యవాదములు అని తెలిపారు.ప్రపంచం అంతా మెచ్చిన బజాజ్ పాసింజిర్ ఆటో ఇప్పుడు ఎలక్ట్రిక్ విభాగంలో బజాజ్ గోగో గా రావటం అభినందనీయం అని అన్నారు.ఈ బజాజ్ గోగో పవర్ ఫుల్ 12 కిలో వాట్స్ బ్యాటరీ తో ఒక్కసారి ఛార్జ్ చేస్తే సుమారు 250 కి.మీ.పైగా మైలేజ్ ఇస్తుంది అని అన్నారు. ఈ బజాజ్ గోగో ఈవి రెండు మోడల్స్ లలో లభ్యమవుతుంది అని అన్నారు.ఆకర్షనీయమైన డిజైంన్ తో పూర్తి మెటల్ బాడీ కలిగి రెండుస్పీడ్ ఆటోమేటిక్ ట్రాన్సమిషన్ తో ఆటో డేంజర్ యాంటీ రోల్ డీటేక్టివ్ ఎల్ఈడి లైట్స్ తో లభ్యమవుతుది అని అన్నరు. ఈ బజాజ్ గోగో ఈవి రెండు వేరియంట్ లలో ఏక్స్ షోరూం ధర 3,26,797/- నుండి ప్రారంభమవుతుందని అన్నారు. ఈ రోజు ఒకేసారి పదిమంది కస్టమర్ లకు డెలివరీ ఇవ్వడం ఆనందదాయకం అని అన్నారు.మా వెంకటరమణ ఆటోమొబైల్ కస్టమర్ ల అభిప్రాయం మేరకు మా చే నూతనముగా అప్ గ్రేడ్ చేసిన డబుల్ స్టేర్ షోరూం నందు క్విక్ సర్వీస్ క్యాంపు ఉన్నదని ఈ అవకాశాన్ని మన బజాజ్ కస్టమర్లు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమములో బజాజ్ కంపెనీ ప్రతినిధులు సంస్థ ఉద్యోగులు పాల్గొన్నారు.





# జ్యోతిరావు పూలే విగ్రహానికి కొరిపల్లి శ్రీనివాస్ ఘన నివాళులు




ఖమ్మం /అక్షిత బ్యూరో :

ఖమ్మం నగరంలో వైరా రోడ్ పూలే ప్రాంగణంలో జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించిన తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొరిపల్లి శ్రీనివాస్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యా సమాజ సేవకై తన జీవితాన్ని అంకితం చేసిన మహానుభావుడు పూలే అని అన్నారు.ఆడపిల్లల చదువుల కోసం ఎన్నో పాఠశాలలు వసతి గృహాలు నెలకొల్పి అనేక మంది విద్యార్థులకు జీవితాల్లో వెలుగు నింపిన మహానుభావుడు.సత్యశోధక సమాజం ద్వారా నిరుపేదలకు వివాహాలు జరిపించి బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం నిరంతరం కృషి చేసిన మహానుభావుడు అని ఆయన కృషి ఫలితమే ఈరోజు అభివృద్ధి మూలాలుగా నిలుస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కుక్కల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# వేసవి దృష్ట్యా పక్షులకు నీరు ఆహారం అందించి రక్షించుకుందాం.. బెజ్జంకి ప్రభాకర్





వరంగల్, అక్షిత బ్యూరో:

నర్సంపేట పట్టణానికి చెందిన పర్యావరణ ప్రేమికుడు, సమాజ సేవకుడు బెజ్జంకి ప్రభాకర్ శుక్రవారం వేసవి తాపం తో దాహానికి తట్టుకోక చిన్న పిట్ట క్రింద పడిపోగా ప్రభాకర్ ఆ పక్షిని చేరదీసి మంచినీరు త్రాగించి కాపాడినారు.ఈ సందర్భంగా బెజ్జంకి ప్రభాకర్ మాట్లాడుచు వేసవి తాపానికి పక్షులు మంచినీరు దొరకక దాహానికి విల విల ఆడుతుంటాయని వాటి దాహర్తి తీర్చడానికి సామాజిక బాధ్యత తో ప్రతీ ఒక్కరూ తమ ఇంటి ముందు ఆవరణలో పక్షుల కొరకు కొన్ని మంచినీరు, ఆహారం గా కొన్ని బియ్యం, నూకల గింజలు అందుబాటులో ఉంచాలని ఆయన కోరినారు.పర్యావరణ పరిరక్షణ లో పక్షులు ఏంతో ప్రాముఖ్యత కలిగి ఉన్నాయని ప్రతీ ఒక్కరూ గుర్తించాలని తెలియజేశారు.

# అయ్యప్ప స్వామి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి





## శ్రీ మణికంఠ భక్త బృందం ఆధ్యాత్మిక సేవలు అభినందనీయం

## అన్నదానాలు పుణ్యకార్యాలు... మాజీ సర్పంచ్ ఎర్నేని వెంకటరత్నం బాబు

**కోదాడ అక్షిత ప్రతినిధి**

అయ్యప్ప స్వామి ఆశీస్సులు కోదాడ నియోజకవర్గ ప్రజలందరికీ ఉండాలని కోదాడ మాజీ సర్పంచ్ ఎర్నేని బాబు అన్నారు. శుక్రవారం కోదాడ పట్టణంలోని అయ్యప్ప స్వామి ఆలయంలో అయ్యప్ప స్వామి పుట్టినరోజు సందర్భంగా శ్రీ మణికంఠ భక్త బృందం ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక పూజలు ,అన్నదాన కార్యక్రమం లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. అన్నదానాలు పుణ్యకార్యాలని ఆకలితో ఉన్నవారికి అన్నం పెట్టి ఆకలి తీర్చడం ఎంతో సంతృప్తిని కలిగిస్తుంది అన్నారు. అయ్యప్ప స్వామి ఆలయంలో శ్రీ మణికంఠ భక్త బృందం చేస్తున్న ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలు అభినందనీయమన్నారు ఆధ్యాత్మిక కార్యక్రమాలకు తన వంతు సహకారం అన్నివేళలా ఉంటుందన్నారు. అనంతరం అన్నదానాన్ని ప్రారంభించారు ఈ కార్యక్రమంలో కోదాడ మున్సిపల్ మాజీ కౌన్సిలర్ బతినేని హనుమంతరావు దేవాలయ కార్యదర్శి చల్లా రామ్మూర్తి ఉపాధ్యక్షులు బోలిశెట్టి కృష్ణయ్య సహాయ కార్యదర్శి సురభి నరసయ్య మణికంఠ భక్త బృందం సభ్యులు రావెళ్ల కృష్ణారావు చౌదరి తూముల శివప్రసాద్ గురుస్వామి ఈదులాపురం శ్రీను గురు స్వామి తమ్మన వెంకట నాగ అవతారం గడ్డం శ్రీనివాస్ రెడ్డి గజ్జి సోమేశ్వరరావు ఓరుగంటి శ్రీను తదితరులు పాల్గొన్నారు కాగా అన్నదానంలో 1200 మందికి పైగా భక్తులు అన్న ప్రసాదం స్వీకరించడం ఆనందం కలిగిందని భక్త బృందం ఆనంద ఉత్సవాలు వ్యక్తం చేసింది.

# ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే జన్మదిన వేడుకలు

## -రాయపోల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పుట్ట రాజు.

**దుబ్బాక, అక్షిత ప్రతినిధి:**

బహుజనుల చీకటి జీవితాల్లో తొలి వెలుగులు నింపిన వైతాళికుడు మహాత్మ జ్యోతిరావు పూలే అని రాయపోల్ ప్రెస్ క్లబ్ మండల అధ్యక్షులు పుట్ట రాజు, యూత్ కాంగ్రెస్ సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు శశికాంత్ అన్నారు. శుక్రవారం రాయపోల్ మండల కేంద్రంలో మహాత్మ జ్యోతిరావు పూలే 198 వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావు పూలే చీకటిని తరిమే వెలుతురు సామాజిక శాస్త్రవేత్త అన్నారు. సామాజిక అసమానతల్లో నలిగిపోతున్న బతుకుల్లో విద్య ద్వారా కొత్త వెలుగులు నింపిన మహానీయుడు అన్నారు. అగ్రవర్ణాల ఎదురుగా నిల్చోవడానికే సాహసించని జాతిలో పుట్టిన తరతరాలుగా తమను అణచివేస్తూ, చదువుకోకుండా అడుగడుగునా కుట్రలు సాగించిన కులాధిపత్యాన్ని కూకటివేళ్లతో పెకిలించేందుకు తన జాతిని అక్షరాస్యులుగా మలిచిన వైతాళికుడు. దళిత, బహుజనులు అణచివేయబడ్డ వర్గాలను తమ బానిసలుగా మార్చుకున్న తీరును పూలే తన కండ్లారా చూశారు. జ్యోతిరావు పూలే కాలం నాటికి దేశంలో ఇదే పరిస్థితి కొనసాగింది. బ్రాహ్మణీయ ఆధిపత్య భావజాలాన్ని సమాజం నుంచి పారదోలేందుకు తన జాతిని చైతన్యవంతంగా తీర్చిదిద్దేందుకు తన జీవితాన్నే ధారపోసిన త్యాగధనుడు పూలే అన్నారు. ఆ యోధుడు సాగించిన పోరాటాన్ని బహుజనులను అక్షరాస్యులుగా చైతన్యవంతులుగా తీర్చిదిద్దేందుకు నిరంతరం కృషి చేశారు. దేశంలో 85 శాతంగా ఉన్న బహుజనులు నేటికీ వంద శాతం అక్షరాస్యతకు చేరుకోలేక పోయారు. దేశానికి సంపదను అందిస్తూ కడుపునిండా తిండికి నోచుకోలేక ఆగర్భ దారిద్ర్యంలో కొట్టుమిట్టాడుతోంది ఈ జాతి. రాజ్యాంగం కల్పించిన అనేక హక్కులు కూడా ఈ జాతికి పూర్తిగా తెలియదంటే అతిశయోక్తి కాదు. దేశానికి ప్రథమ పౌరుడైన రాష్ట్రపతి సైతం గర్భగుడిలోకి అడుగు పెట్టేందుకు గజగజ వణికిపోయే పటిష్టమైన వ్యవస్థను రూపొందించింది హైందవ సంస్కృతి. బహుజనులు రాజకీయ అధికారం పొందాలన్నా, కులాధిపత్యాన్ని తరిమి కొట్టడమే ఏకైక పరిష్కారం. అప్పుడే తరతరాలుగా అణచివేతకు గురవుతూ వస్తున్న అణగారిన వర్గాలు విద్యావంతులై, అధికారంలో భాగస్వాములై సమాజంలో సమానత్వాన్ని పొందగలుగుతారని పేర్కొన్నారు. ఈ



కార్యక్రమంలో దళిత బహుజన సంఘాల నాయకులు రాయపోల్ ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, కోశాధికారి నర్సింలు,జర్నలిస్ట్ మన్నే గణేష్, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు ప్రశాంత్, కార్యదర్శి ఇంద్రకరణ్, నవీన్, శ్రీకాంత్, మల్లేశం, భరత్,నవీన్, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మ జ్యోతిరావు పూలే గొప్ప సామాజిక విప్లవ కారుడు

## సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు సామేలు

**ఇబ్రహీంపట్నం అక్షిత ప్రతినిధి**

:మహాత్మ జ్యోతిరావు పూలే గొప్ప సామాజిక విప్లవకారుడని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సామేలు అన్నారు. సిపిఎం ఆధ్వర్యంలో శుక్రవారం ఇబ్రహీంపట్నం అంబేద్కర్ చౌరస్తాలో పూలే 198వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సామేలు మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే గొప్ప సామాజిక విప్లవకారుడని కొనియాడారు. మహారాష్ట్ర పూణేలో 1827 ఏప్రిల్ 11న జన్మించారు. సంస్కరణ ఉద్యమాలు, కుల వివక్షకు వ్యతిరేకంగా అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం తన జీవితాంతం కృషి చేశారని తెలిపారు. మహిళలకు విద్య కావాలని తన భార్య సావిత్రిబాయి పూలేకు చదువు నేర్పి మొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా చేసిన గొప్ప ఆదర్శమూర్తి అని కీర్తించారు. ఆనాటి సమాజంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మహిళలకు చదువు లేని కాలంలో చదువు అందరికి కావాలని అగ్రవర్ణాలకు వ్యతిరేకంగా పోరాడిన దిశాలి అన్నారు. సతీసహగమనం, బాల్యవివాహాలు, వితంతు వివాహాలు, అంటరానితనం, కుల వివక్షకు వ్యతిరేకంగా, సమానత్వం కోసం అనేక సంస్కరణల కోసం పాటు పాడిన గొప్ప సంఘసంస్కర్త అని కొనియాడారు. జ్యోతిరావు పోలేను డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తన గురువుగా భావించి భారత రాజ్యాంగాన్ని రచించారు. కేంద్రంలో బీజేపీ నేతృత్వంలో నరేంద్రమోడీ అధికారులకు వచ్చిన తర్వాత రాజ్యాంగంపై దాడి చేస్తున్నారు. కులం, మతం పేరుతో దౌర్జన్యాలకు ఒడిగడుతున్నారని అన్నారు. మతం పేరుతో మైనార్టీల పైన దళితుల పైన దాడులు జరుగుతున్నాయి. మతోన్మాద దాడులను ప్రతిఘటించడమే మహాత్మ జ్యోతిరావు పూలేకు మాంసం ఇచ్చే నిజమైన నివాళులు అన్నారు. ఏప్రిల్ నెలను మహనీయుల మాసంగా ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈనెల 27న ఇబ్రహీంపట్నంలో మహనీయుల జనజాతరను నిర్వహిస్తున్నామని దీనిని ప్రజలు జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు మధుసూదన్ రెడ్డి, మండల కార్యదర్శి బుగ్గరాములు, జిల్లా నాయకులు జంగయ్య, జగన్, మున్సిపల్ కార్యదర్శి ఎల్లేశ, మండల నాయకులు వెంకటేష్, ఆనంద్, ముసలయ్య, ప్రభుదాస్, పోచమని కృష్ణ, వీరేష్, విగ్నేష్, స్కైలాబ్, రాఘవేందర్, నరసింహ, యాదగిరి, స్వామి, బిక్షపతి, తరంగ్, శ్రీకాంత్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.



# జై బాపు! జై భీమ్! జై సంవిధాన్!

**కొమురవెల్లి అక్షిత న్యూస్:**

శుక్రవారంకొమురవెల్లి మండల కేంద్రంలో ఘనంగా జరిగిన జై బాపు! జై భీమ్! జై సంవిధాన్! కార్యక్రమం.బడుగు బలహీన వర్గాల అభివృద్ధే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం.ప్రజలంతా సమానమనే భావనను ప్రజల్లోఏర్పరచడమే కాంగ్రెస్ పార్టీ ఆశయం.దేవుడుని పూజించడం ప్రజలకు బిజెపి పార్టీ నేర్పాల్సిన అవసరం లేదు.ఆర్థికంగా ఇబ్బందులు ఉన్న ఇచ్చిన అన్ని హామీలు నెరవేర్చడమే కాకుండా ప్రజల సంక్షేమం కోసం ఇంకా కొత్త పథకాలను తీసుకువచ్చి ప్రజలను అన్ని విధాల ఆదుకొని అసమానతలు లేని సమాజాన్ని నెలకొల్పడం అనేది కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అని శుక్రవారంకొమురవెల్లి మండల కేంద్రంలో జరిగిన జై బాబు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమంలో జనగామ డిసిసి అధ్యక్షులు కొమ్మూరు ప్రతాపరెడ్డి తెలియజేశారు. జై బాపు జై భీమ్ జై సంవిధాన్ మండలంలో ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జనగామ డీసీసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి ముందుగా మహాత్మ జ్యోతిబాపూలే జయంతి వేడుకల్లో వారికి పూలమాలవేసి నివాళులు అర్పించడం జరిగింది.బీసీ రిజర్వేషన్ల సాధనకు పూలే ఆశయం ఆదర్శం. పూలే ఆదర్శంగా స్ఫూర్తిగా తీసుకొని అసెంబ్లీలో మహిళలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని తీర్మానం చేయడం జరిగింది.కొమ్మూరి ప్రతాపరెడ్డిజై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం కోసం విచ్చేసిన కొమ్మూరి ప్రతాపరెడ్డి కొమురవెల్లి మండల కేంద్రంలోమహాత్మ జ్యోతిబాపూలే జయంతి వేడుకలలో పాల్గొనడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.అసమానతలు లేని సమాజం కోసం పరితపించిన మహోన్నత వ్యక్తి పూలే విద్య ద్వారానే సమాజ మార్పు సాధ్యమని గ్రహించి, బీసీల అభ్యున్నతి ఎదుగుదల కోసం ఎంతో కృషిచేసిన పూలే తన సతీమణికి విద్యాభ్యాసం కల్పించి మొట్టమొదటి మహిళా టీచర్గా నియామకం లో సహకరించి అభ్యుదయ సమాజానికి మార్గం చూపారు అని కొనియాడారు. వారి ఆశయ సాధన కోసం పనిచేయడంలో కాంగ్రెస్ పార్టీ ముందుంటుందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు మహదేవుని శ్రీనివాస్ మాట్లాడుతు ముఖ్యమంత్రి రేవంతన్న ప్రభుత్వం భారత దేశం లో మొదటి సారిగా తెలంగాణ రాష్ట్రం లో కులగణనచేసి బీసి లకు 42% రిజర్వేషన్ లు అమలు చేయాలనీ ఢిల్లీ లో కేంద్ర ప్రభుత్వం పై జంతర్ మంతర్ దగ్గర బీసీలు ధర్నా చేస్తే ముఖ్యమంత్రి హోదాలో ధర్నా లో రేవంతన్న 2 గంటల పాటు ధర్నా లో కూర్చున్నారు. కల్వకుంట్ల కవిత బీసీ లను

భారతీయ జనతా పార్టీతో రాజ్యాంగానికి ముప్పు ఉందని రాజ్యాంగ పరిరక్షణ కోసం దేశ వ్యాప్తంగా జై బాపు జై భీమ్ జై సంవిధాన్ నినాదం దేశంలోని అన్ని రాష్ట్రాలలో గ్రామ గ్రామాన వాడ వాడలో పాదయాత్రగా ప్రజల వద్దకు వెళ్లి రాజ్యాంగ ఔన్నత్యాన్ని ప్రజలకు వివరించడం జరిగిందని ఆయన తెలిపారు. ఏఐసీసీ,టీపీసీసీ పిలుపు మేరకు ఏఐసీసీ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ సూచనలతో జనగామ జిల్లాలో మరియు నియోజకవర్గంలో చేపట్టిన కార్యక్రమంలో భాగంగా కొమురవెల్లి మండలం లో ఈ కార్యక్రమం ప్రారంభించి ఈరోజు మండల కేంద్రంలో ముగించడం జరిగిందని ఆయన తెలియజేశారు. నియోజకవర్గంలోని అన్ని మండలాల మరియు గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు పార్టీ, నాయకులు ,కార్యకర్తలు అభిమానులు ప్రజలకు రాజ్యాంగం పట్ల అవగాహన కల్పిస్తూ రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన అవసరాన్ని వివరిస్తూ భారతీయ జనతా పార్టీ స్వతంత్ర ఉద్యమంలో పాల్గొన్న నాయకులను అలాగే అహింసా మార్గంలో స్వాతంత్రం వచ్చేందుకు కృషిచేసి భారతదేశాన్ని బ్రిటిష్ పాలకుల సంఖ్యల నుండి విడిపించి ప్రపంచవ్యాప్తంగా శాంతి దూతగా ఆమోదం పొందిన మన జాతిపిత మహాత్మా గాంధీని బిజెపి పార్టీ మరియు వాళ్ళ అనుబంధ సంస్థలు రకరకాలుగా ఎలా అవమాన పరుస్తున్నారనే విషయంపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ జై బాపు ,జై భీమ్, జై సంవిధాన్ పాదయాత్ర చేస్తున్నామని ఆయన తెలిపారు.డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం బడుగు బలహీన వర్గాలకు అండగా ఉన్నదని ఇట్టి రాజ్యాంగాన్ని కుట్రలతో కుతంత్రాలతో సమూలంగానిర్మూలించేందుకు సిద్ధమవుతున్న బిజెపి నాయకత్వానికి ప్రజలే బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. %ా

%తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే గత పదేళ్లలో జరగని అభివృద్ధి పనులను ,సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు.అది మింగుడు పడని బీఆర్ఎస్ నాయకులు అభివృద్ధికి అడ్డుపడుతూ పనికిరాని పసలేని ఆరోపణలు చేస్తూ తెలంగాణ ప్రజలకు తీరని అన్యాయం చేస్తున్నారన్నారు.

ఈ కార్యక్రమంలో జై బాపు జై భీమ్ జై సంవిదాన్ కోఆర్డినేటర్ శ్రీనివాస్ రెడ్డి, మరియు జిల్లా కార్యవర్గ సభ్యులు, మండల పార్టీ కార్యవర్గ సభ్యులు, ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం చైర్మన్ డైరెక్టర్లు, మరియు మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, కొమరవెల్లి మండల కాంగ్రెస్ పార్టీ వివిధ గ్రామాల గ్రామశాఖ అధ్యక్షులు, జనగామ నియోజకవర్గం వివిధ మండలాల మండల పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర



కించపరిచే విదంగా అది తుపేల్ ధర్నా అని అన్నారు. కవిత మాట్లాడే ముందు జాగృతి కి ఫస్ట్ బీసీ ని ప్రెసిడెంట్ చేయాలి.10 సంవత్సరాలు అధికారం లో ఉండి బీసీ రిజర్వేషన్ లు 32% నుండి తగ్గించి బీసీలను మోసం చేసిన ఘనత టిఆర్ఎస్ పార్టీది. ఇప్పుడు బిసిలపై మొసలి కన్నీళ్లు కారుస్తున్నారు. బిఆర్ఎస్ పార్టీ వైఖరి దొంగే దొంగ అన్నట్టు ఉందని మహదేవుని శ్రీనివాస్ అన్నారు. మహాత్మా జ్యోతిబాపూలె ఆశయ సాధన కోసం రేవంత్ రెడ్డి ప్రభుత్వం పని చేస్తున్నదని అన్నారు.అనంతరం అంబేద్కర్ మహాత్మా గాంధీ ,రాజ్యాంగాన్ని చేతపట్టుకుని పాదయాత్రగా కొమురవెల్లి మండల కేంద్రంలో పర్యటించారు.మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన సమావేశాన్ని ఉద్దేశించి జనగామ డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగాన్ని అవమానపరుస్తూ ప్రజల స్వేచ్ఛకు భంగం కలిగించేలా వ్యవహరిస్తోందని సమాజంలో అశాంతిని పెంపొందించేలా కుట్రలు చేస్తుందని మండిపడ్డారు. పార్లమెంట్ సాక్షిగా బీజేపీ కేంద్ర హోం మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలపై ప్రధాన మంత్రి మోదీ సమర్థించడం సిగ్గుచేటని అన్నారు. ఈ విషయం పట్ల ప్రధాని మౌనం వహించడాన్ని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని ఎస్సీ ఎస్టీ బీసీలకు ఉన్న రిజర్వేషన్లు కూడా ఎత్తివేయాలనే దురాలోచన కూడా భారతీయ జనతా పార్టీకి ఉందని అన్నారు.

మహిళా కమిటీ కార్యవర్గ సభ్యులు, జనగామ నియోజకవర్గం వివిధ మండల మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, నాయకులు కార్యకర్తలు మండల మహిళా పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మరియు అభిమానులు ప్రజలు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.



# బచ్చన్నపేట మండలంలో ఐకెపి కొనుగోలు కేంద్రాల ప్రారంభం...!

## ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర...!!

## మార్కెట్ కమిటీ చైర్మన్ నల్ల నాగుల శ్వేత వెంకన్న...!!!

**జనగామ/ బచ్చన్నపేట, అక్షిత ప్రతినిధి:**

రైతులు వరి ధాన్యం ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలోనే విక్రయించి మద్దతు ధర పొందాలని... దళారులను నమ్మి మోసపోవద్దని... 48 గంటల్లోనే రైతుల అకౌంట్లోకి డబ్బులు జమ అవుతాయని... రైతులు ప్రభుత్వ కొనుగోలు సెంటర్లలో మంచిగా ఆరబోసి... తేమా లేకుండా నాణ్యమైన ధాన్యాన్ని తీసుకురావాలని... చేర్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ నల్ల నాగుల శ్వేతా వెంకన్న అన్నారు. శుక్రవారం మండలంలోని చిన్న రామచర్ల, బచ్చన్నపేట, నారాయణపురం, బసిరెడ్డిపల్లి, ఆలింపూర్... గ్రామాలలో ఐకెపి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ... రైతులకు ఎలాంటి సమస్యలు ఉన్న తీర్చేందుకు మేమున్నామన్నారు. ఐకెపి సెంటర్లో ధాన్యం విక్రయిస్తే 48 గంటల్లో మీ ఖాతాల్లో డబ్బులు జమ అయితాయి అన్నారు. ఏ గ్రేడ్ రకానికి 2320/- రూపాయలు... సాధారణ ధాన్యానికి 2300/- మద్దతు ధర లభిస్తుందన్నారు. సన్న వడ్లకు 500 బోనస్ ఇస్తున్నామన్నారు. రైతులకు రెండు లక్షల రుణమాఫీ... రైతు భరోసా... ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం... ప్రజలకు ఉచిత బస్సు ప్రయాణం... 200 యూనిట్ల లోపు ప్రతి ఇంటికి ఉచిత కరెంటు అందిస్తున్న కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం అన్నారు. ఈకార్యక్రమంలో చేర్యాల మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మాసాపేట రవీందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నూకల బాల్ రెడ్డి, రాష్ట్ర మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి ఎన్నింటి కావ్య శ్రీ రెడ్డి, సిద్దులగుట్ట దేవస్థాన చైర్మన్ ఆముదల మల్లారెడ్డి, దేవస్థాన డైరెక్టర్లు సూత్రమైన రామకృష్ణ, కాశిరెడ్డి శ్రీనివాసరెడ్డి, నిమ్మ కరుణాకర్ రెడ్డి, ఎంపీడీవో మల్లికార్జున్, స్థానిక కార్యదర్శి నరసింహ చారి, ఐకెపి అధికారులు, ఐకెపి సీసీలు కందుకూరి విజయలక్ష్మి, సందుల నర్సింహులు, వంగపల్లి తిరుమల, అగ్రికల్చర్ ఆఫీసర్ రత్నాకర్ రెడ్డి, ఏ ఈ ఓ లు, వి.ఓ.ఎ లు, కమిటీ సబ్యులు ఎన్. దీక్షిత, కె. లావణ్య, కె. రమాదేవి, కే. శైలజ, బెజిగం లావణ్య... కొయ్యడ భవాని, దేవరకొండ లత, బైరి రజిత,



బొమ్మ దేవి, జిల్లా సమ్మక్క... హమ్మలి సంఘ పెద్ద మనుషులు, కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షులు ఎద్దు హరీష్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు నల్లగొండ బాల కిషన్ గౌడ్, కోడూరు మహాత్మ చారి, పిన్నింటి బాపురెడ్డి, మంత్రి ఐ మల్లయ్య, నిమ్మ కరుణాకర్ రెడ్డి, కళ్లెం రమేష్, మండల ఉపాధ్యక్షులు మట్టి బాలరాజు, మైపాల్ రెడ్డి, జిల్లా సందీప్, ఇజ్జగిరి రాములు, గద్దల కొండ గణేష్, అఖిల్ మాల, ఆయా గ్రామ సంఘాల మహిళలు, రైతులు పాల్గొన్నారు.



# జ్యోతిరావు పూలే సేవలు శ్లాఘనీయం

**వరంగల్, అక్షిత బ్యూరో:**

బ్రిటీష్ వలస పాలనలో సామాజిక వివక్ష వ్యతిరేకంగా పోరాడి అట్టడుగు, బడుగు,బలహీన వర్గాలలో విద్య తోనే చైతన్య%శీ% సాధ్యమవుతుందని నినదించిన మహాత్మ జ్యోతిరావు పూలే మార్గం అందరికీ స్ఫూర్తి దాయకమని సీకేఎం ప్రభుత్వ ఆర్ట్స్ సైన్స్ కళాశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ. ధర్మారెడ్డి తెలిపారు. జ్యోతిరావు పూలే 199 వ జయంతిని పురస్కరించుకొని శుక్రవారం కళాశాలలో పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ బడుగు వర్గాల హక్కుల కోసం పోరాడిన గొప్ప యోధుడు మహాత్మ జ్యోతిరావు పూలే అని ఆయన దేశానికి అందించిన సేవలు ఎంతో శ్లాఘనీయమని గుర్తు చేశారు. పూలే స్ఫూర్తితో సృజనాత్మకంగా ఆలోచించి ముందుకు సాగాలన్నారు. అనంతరం కళాశాల కెరియర్ అండ్ ప్లేస్మెంట్ విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులకు షాడో ఆర్ట్స్ ఆధ్వర్యంలో ఓరియంటేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు డాక్టర్ కేఎల్వి వరప్రసాద్ రావు, , కెప్టెన్ ,డాక్టర్ పి. సతీష్ కుమార్, లైబ్రేరియన్ ఎస్ .అనిల్ కుమార్, సూపరింటెండెంట్ జి .శ్రీనివాస్, గెస్ట్ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# బాలల హక్కులు, బాల్య వివాహ చట్టాల పైన అవగాహన



**వరంగల్, అక్షిత బ్యూరో:**

శుక్రవారం వరంగల్ జిల్లా నాగారం గ్రామంలో షేర్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన బాలల హక్కులు, వివాహ చట్టాలు అవగాహన కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమంలో జస్ట్ ఫర్ రైట్స్ చిల్డ్రన్ హనంకొండ షేర్ సంస్థ సిఎస్ఎంఆర్ జమున మాట్లాడుతూ బాలలు ఎదురుకుంటున్న సమస్యలు ముఖ్యం గా బాల్య వివాహాలు, బాలకార్మికులు, బడి మానివేసిన పిల్లలు, బాలలపై లైంగిక వేధింపులు అక్రమ రవాణా మొదలగు సమస్యలు వాటి పరిణామాలు వివరించారు,వాటికీ సంబదించిన చట్టాలను పిల్లలకు తెల్పి,పిల్లలు అన్ని రంగాలలో ముందు ఉండాలని దాని కోసం చదువు పైన ఇష్టం పెంచుకొని వారు ఆ దిశగా ప్రణాళిక ఏర్పాటు చేసుకోవాలని, బాలలకు హక్కులను అనగా జీవించే హక్కు, రక్షణ పొందే హక్కు, పాల్గొనే హక్కు,అభివృద్ధి చెందే హక్కులను వివరిస్తూ బాధ్యతలను గురించి వివరించారు. హక్కులకు భంగం కలిగి నప్పుడు బాలలకు ఉన్నా చట్టల ద్వారా రక్షణ పొందాలని, టోల్ ఫ్రీ నెంబర్ 1098 కి కాల్ చెయ్యాలని చెప్పారు. కార్యక్రమం లో సిఎస్ఎం జగన్, ప్రశాంతి ,సూపర్వైజర్ శిరీష,రజిత అంగన్వాడీ టీచర్స్,ఆశా వర్కర్లు స్థానికులు పిల్లలు పాల్గొన్నారు.

# సమాజం కోసం పోరాడిన మహనీయుడు మహాత్మా జ్యోతిబా పూలే

## 199వ పూలే జయంతిలో రాష్ట్ర పర్యావరణ అటవీ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ

**వరంగల్, అక్షిత బ్యూరో:**

సమాజంలో అన్ని వర్గాల సమానత్వం కోసం పోరాడిన మహనీయులలో మహాత్మా జ్యోతిబా పూలే ఒకరని రాష్ట్ర పర్యావరణ, అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. శుక్రవారం హనుమకొండ జిల్లా ములుగు రోడ్డు జంక్షన్ లోని మహాత్మా జ్యోతిబా పూలే విగ్రహానికి రాష్ట్ర మంత్రి కొండా సురేఖ, వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగళి శ్రీపాల్ రెడ్డి, వరంగల్ పశ్చిమ, వర్ధన్నపేట ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి కే ఆర్ నాగరాజు,కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి, హనుమకొండ వరంగల్ జిల్లాల కలెక్టర్లు ప్రావీణ్య, డాక్టర్ సత్య శారద, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. జిల్లా బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర పర్యావరణ అటవీ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ ఆనాటి సమాజంలోని రుగ్మతలను పారద్రోలడానికి ఉద్యమిస్తూ భవిష్యత్ తరాలకు మార్గం చూపిన మహనీయుల్లో జ్యోతిబాపూలే ఒకరని పేర్కొన్నారు. అంటరానితనాన్ని రూపుమాపేందుకు, విద్యా విషయంలో పూలే దంపతులు చేసిన కృషి ఎంతో గొప్పదన్నారు. సమానత్వం కోసం వారు చేసిన సేవలు మరువలేనివని పేర్కొన్నారు. మహిళలు విద్యావంతులు కావాలని చెప్పిన మొదటి వ్యక్తి జ్యోతిబా పూలే అని అన్నారు. జ్యోతిబాపూలే సతీమణి అయిన సావిత్రిబాయి పూలే మొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా సేవలను అందించారని, పూలే దంపతులు ఆనాడే బాలికల కోసం విద్యాలయాన్ని స్థాపించి బాలికలు చదువుకోవాలని అవగాహన కల్పించారని గుర్తు చేశారు. సమాజానికి జ్యోతిబాపూలే అందించిన సేవలను ఆదర్శంగా తీసుకొని అంబేద్కర్ లాంటి వారు ముందుకు సాగారని అన్నారు. బాల్యవివాహాల నిర్మూలనకు కృషి చేశారని, వితంతు పునర్వివాహాలను ప్రోత్సహించారని పేర్కొన్నారు. సమాజంలో అభివృద్ధి అనేక సంస్కరణలు తీసుకువచ్చి చరిత్రలో పూలే దంపతులు నిలిచారని తెలిపారు. సమాజానికి ఉపయోగపడే అనేక కార్యక్రమాలను చేసిన మహనీయుల కృషి ఫలితంగానే మనం ఆ ఫలాలను పొందుతున్నామన్నారు. జనాభా దామాషా ప్రకారం బీసీలకు హక్కులు కల్పించాలనే సంకల్పంతో తెలంగాణ రాష్ట్రంలో బీసీ కులగణన చేపట్టి అమలు చేస్తున్నామని అన్నారు. మహనీయుల ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ, వరంగల్ ఆర్డీవోలు రాథోడ్ రమేష్, సత్యపాల్ రెడ్డి, హనుమకొండ జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి రామ్ రెడ్డి, ఇతర అధికారులతో పాటు వివిధ ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.





# రాజీవ్ యువ వికాస్ పథకం

## నిరుద్యోగులకు వరం ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి

## - అడవిదేవులపల్లి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శీలం వీరాంజనేయులు

**అడవిదేవులపల్లి,అక్షిత ప్రతినిధి:-**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాసం పథకం నిరుద్యోగ యువతీ యువకులకు వరం లాంటిదని మండల యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శీలం వీరాంజనేయులు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ ప్రభుత్వ%శీ% నిరుద్యోగుల కోసం పనిచేయలేదు,తెలంగాణ ప్రభుత్వం నిరుద్యోగుల కోసం ప్రవేశపెట్టిన పథకాలు,అలాగే రైతు రుణమాఫీ, రైతుబంధు,రేషన్ కార్డు గల అర్హులందరికీ సన్నబియ్యం,ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదని,ఇది మాటల ప్రభుత్వం కాదు,చేతల ప్రభుత్వం అని ఇచ్చిన హామీలు ప్రతి ఒక్కటి కూడా ప్రభుత్వం చేసి చూపిస్తుందని అన్నారు. ఏప్రిల్ 5న ముగించాల్సిన ఈ పథకాన్ని ప్రభుత్వం అన్ని వర్గాల యువతీ,యువకులకు మరో అవకాశం ఇచ్చిందని, ఎస్సీ,ఎస్టి, బీసీ,మైనార్టీ నిరుద్యోగుల కోసం ఈ పథకం దరఖాస్తులు చేసుకుని సంక్షేమ ఫలాలను పొందాలని కోరారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేరుస్తుందన్నారు.



# మహనీయుల ఆదర్శాలను పాటించాలి

**రామన్నపేట అక్షిత ప్రతినిధి**

మహనీయుల ఆదర్శాలను పాటించి జీవితంలో గొప్ప విజయాలను సాధించాలని రామన్నపేట మండల విద్యాధికారి జి.జ్యోతి అన్నారు. స్థానిక ఎం ఆర్ సి లో తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ టీఎస్ యుటిఎఫ్ ) మరియు ఎస్సీ ఎస్టీ యు టి ఎస్ సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మహనీయుల జయంతి ఉత్సవాల్లో భాగంగా ఆ సంఘాల నాయకులు బాబు జగ్జీవన్ రామ్, మహాత్మ జ్యోతిబాపూలే, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి వారి సేవలను కొనియాడారు, స్మరించుకున్నారు. సమాజంలో ఉన్న కుల అంతరాలను రూపుమాపడానికి కృషి చేశారని,దళిత, బడుగు బలహీన వర్గాలకు విద్యను అందించి గొప్ప స్థాయికి చేరడానికి పాటుపడిన త్యాగధనులని అన్నారు. కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి కంచి రవికుమార్, ఎస్సీ ఎస్టీ యు టి ఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కట్ట మల్లయ్య, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ అనిల్ కుమార్, రెండు సంఘాల మండల ప్రధాన కార్యదర్శులు జనపాల కిషన్, మంకాల కుమారస్వామి మరియు ఉపాధ్యాయులు హరికిషన్, కృష్ణయ్య, ఎం ఆర్ సి సిబ్బంది పాల్గొన్నారు.

# రైతు పండించిన ప్రతి గింజ ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది:

## వేపూరి తిరపతమ్మ సుదీర్.

## వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్

**నడిగూడెం, అక్షిత న్యూస్:**

రైతు పండించిన ప్రతి గింజ ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని రైతులు ఎవరు ఆందోళన పడొద్దని కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వేపూరి తిరపతమ్మ సుదీర్ అన్నారు.శు క్రవారం మండలంలోని కాగిత రామచంద్రాపురం పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు.అనంతరం మాట్లాడాతూ రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో ధాన్యం విక్రయించి, ప్రభుత్వం అందిస్తున్న మద్దతు ధర తో పాటు, కింటాకు 500 రూపాయల బోనస్ ను ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ సరిత,కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు బూత్కూరి వెంకటరెడ్డి, పిఎసిహెచ్ చైర్మన్ గోసుల రాజేష్, మాజీ సర్పంచ్ మంచికంటి వెంకటరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండు శ్రీనివాస్,రామిని విజయవర్ధన్ రెడ్డి,దున్నా శ్రీనివాస్,బంధారాపు మల్లికార్జున్, పాతకోట్ల నాగేశ్వరరావు, విశ్వనాధ రెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్లు, సీఈవో, ఏఈఓ, రైతులు పాల్గొన్నారు.

# రోడ్లపై ధాన్యాన్ని పోసి మరణానికి కారకులు కావొద్దు

చేర్యాల, అక్షిత ప్రతినిధి: చేర్యాల పరిధిలోని రోడ్లపై రైతులు ధాన్యం పోయడం వల్ల వాహనదారులు మోటార్ సైకిల్ వాహనదారులు రాత్రి సమయాలలో అది గమనించక ప్రమాదం జరిగి చనిపోతున్నారని చేర్యాల ఎస్ఐ నీరేష్ తెలిపారు. ఈ సందర్భంగా మీడియా సమావేశంలో ఎస్ ఐ మాట్లాడుతూ రైతులు పండించిన వరి మక్కా కంది తదితర పంట దినుసులను బావి దగ్గర, ఇండ్ల వద్ద లేదా ఇతర కాళీ ప్రదేశాలలో ధాన్యం పోయడానికి ఏర్పాటు చేసుకోవాలి, కానీ నిర్లక్ష్యంగా రోడ్లపై ధాన్యం పోసి అమాయక ప్రజల ప్రాణాలు పోవడానికి కారణం కావొద్దు, రోడ్లపై ధాన్యం పోసి రాత్రి సమయంలో నల్ల కవర్ కప్పి చుట్టూ రాళ్లు పెట్టడం వల్ల అది గమనించని మోటార్ సైకిల్ వాహనదారులు తగిలి చనిపోవడం జరుగుతుంది కనుక, రైతులు ఈ విషయాన్ని గమనించి రోడ్లపై ధాన్యం పోయవద్దని సూచించారు.

# పాములపాడు అంగన్వాడీలో పోషణపక్ష వారోత్సవం

## వెయ్యి రోజుల ప్రాముఖ్యతపై గర్భిణీ స్త్రీలు బాలింతలకు అవగాహన

## పాల్గొన్నదామరచర్ల ప్రాజెక్టు సిడిపిఓ చంద్రకళ

**అక్షిత న్యూస్,మాడ్గులపల్లి:**

మాడ్గులపల్లి మండలం పాములపాడు గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం పోషణపక్షం కార్యక్రమము నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐసీడీ ఎస్ దామరచర్ల ప్రాజెక్టు సీడీపీఓ చంద్రకళముఖ్యఅతిథి గా పాల్గొన్నారు.అంగన్వాడీ కేంద్రంలో గర్భిణీస్త్రీలు బాలిం తలు, కిషోర బాలికలకు వెయ్యి రోజుల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు.గర్భిణీ స్త్రీల ఆహారము బాలింతల ఆహారము ఏడు నెలల నుండి రెండు ఏళ్ల లోపుచిన్న పిల్లల తల్లులకు ఎలాంటి పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకోవాలని దానిపై అవగాహన కల్పించారు. పోషక విలువలుకలిగిన మిల్లెట్స్ పప్పులు, బెల్లం ,మునగకాయలు మునగ ఆకుకూరలు, నువ్వులు, ఖర్జూరము, గుడ్లు ,పాలు తల్లులు పిల్లలు ఎక్కువగాతీసుకోవాలని రోగనిరోధక శక్తిని పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం లో అంగన్వాడీ సూపర్వైజర్లు నాగమణి, పరిమి రజిని, ప్రైమరీ స్కూల్ టీచర్లు కరుణాకర్ ,గణిత ,సంధ్యారాణి, సంఘబంధం విఓ లు యాదమ్మ, ఉష ,అంగన్వాడీ టీచర్లులక్ష్మి,జయమ్మ,ఆయాలు వసంత, నీలమ్మ తోపాటు చిన్నారులు,తల్లులుతదితరులు పాల్గొన్నారు.

# బహుజనుల ఆరాధ్య దైవం జ్యోతిబాపూలే

## తెలుగు ఉపన్యాసకులు వేముల

**కోదాడ అక్షిత ప్రతినిధి**

కోదాడ కే.ఆర్.ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల లో ఎన్.ఎస్.ఎస్ విభాగం ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతీబా పూలే జయంతి వేడుకలను ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం అధికారి, తెలుగు లెక్చరర్ వేముల వెంకటేశ్వర్లు సమన్వయకర్తగా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ముందుగా పూలే చిత్రపటానికి పూలమాల సమర్పించి నివాళులర్పించిన అనంతరం అధ్యాపకులు ఆర్. పిచ్చి రెడ్డి మాట్లాడుతూ... మానవ హక్కుల కోసం మొట్టమొదటిసారిగా గళ మెత్తిన సంఘసంస్కర్త, మహా పురుషుడు, సామాజిక న్యాయం కోసం జీవితాంతం ఉద్యమించిన మహోన్నతుడు జ్యోతిబాపూలే అన్నారు అందరూ ఆయన బాటలో పయనించి సమాజ అభివృద్ధికి తోడ్పడాలి అన్నారు. తెలుగు ఉపన్యాసకులు వేముల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... ఆనాడు భారతీయ స్త్రీల విముక్తికై సత్యశోధక్ అనే సంస్థను స్థాపించి స్త్రీల విద్య కోసం శ్రమించిన బహుజనుల దైవం పూలే అన్నారు. ఆయన జీవితం దళిత బహుజనులకు ఆచరణ యోగ్యంమని కార్మిక హక్కుల కోసం తొలిసారిగా ఉద్యమించిన తొలితరం నాయకులు పూలే అని ఆయన కొనియాడారు. జ్యోతిబా పూలే పోరాట స్ఫూర్తిని, ఆశయాలను కొనసాగించడానికి యువతరం చైతన్య స్ఫూర్తితో పయనించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో గుండా యాదగిరి, రేపాకుల గురవయ్య, ఈ. నరసింహారెడ్డి, ఎన్. జ్యోతిలక్ష్మి, ఆర్. చంద్రశేఖర్, టి.మమత, డి. ఎస్. రావు మొదలగువారు పాల్గొన్నారు.

# ఏన్కూర్‌లో విజయవంతంగా ముగిసిన ఉచిత వైద్య శిబిరం

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

ఖమ్మం జిల్లా ఏన్కూరు మండలం కొత్త మేడిపల్లి గ్రామంలో పీటర్ నాయక్ చారిటబుల్ ట్రస్ట్ - ఆశ్రయం హ్యాండ్ ఆఫ్ హెూప్ ఆధ్వర్యంలో తలపెట్టిన ఉచిత వైద్య శిబిరం ద్వారా స్థానిక కొత్త మేడేపల్లి కోయ సామాజిక ప్రజలు 180 మందికి వైద్య పరీక్షలు చేసి అందరికి ఉచితంగా మెడిసిన్ పంపిణి చేశారు.ఈ నేపథ్యంలో ఆశ్రయం హ్యాండ్ ఆఫ్ హెూప్ డైరెక్టర్ జయరాజ్ మాట్లాడుతూ కొత్తమేడేపల్లి ప్రజలకు వైద్య సేవలు అందించడం చాలా సంతోషంగా ఉందని ఈ గ్రామానికి మేము రావడానికి మూలకారణమైన పీటర్ నాయక్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు డా. పీటర్ నాయక్ లకావత్ మరియు వారికి అన్ని విధాలుగా సహకరించి కార్యక్రమాన్ని విజయవంతం చేసిన సికే న్యూస్ చైర్మన్ భూక్యా ఉపేందర్ కు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం పీటర్ నాయక్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డా. పీటర్ నాయక్ మాట్లాడుతూ అడిగిన వెంటనే వచ్చిన హ్యాండ్ ఆఫ్ హెూప్ డైరెక్టర్ జయరాజ్ గారికి మరియు వైద్య బృంధానికి పీటర్ నాయక్ చారిటబుల్ ట్రస్ట్ తరుపున కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో హ్యాండ్ ఆఫ్ హెూప్ డైరెక్టర్ జయరాజ్ పీటర్ నాయక్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డా. పీటర్ నాయక్ లకావత్ జాన్ లకావత్ సికే న్యూస్ చైర్మన్ భూక్యా ఉపేందర్ భూక్యా లక్ష్మి, సికే. న్యూస్ స్టాఫ్ మౌనిక బాలు తదితరులు పాల్గొన్నారు.

